
# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక




**Visit TFAS Home Page http://www.tfas.net July – August 2005**

Telugu Fine Arts Society (TFAS)
c/o Dr. Ramakrishna Seethala
17 West Kincaid Drive
Princeton Junction, NJ 08550

PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick, NJ
08901

Return Service Requested

# Stone & Tile Outlet

## Warehouse Outlet - Factory Direct to You

- **Granite**
- **Marble**
- **Porcelain**
- **Slate**
- **Ceramic**
- **Onyx**
- **Travertine**
- **Tumbled Stones**
- **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles • 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom 100's of colors & styles

In-House Designers • Free Estimates • Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops • Vanities • Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

17 West Kincaid Drive, Princeton Junction, NJ 08550

# తెలుగు జ్యోతి

సంపుటి : 22 సంచిక : 4

జులై - ఆగస్టు 2005



**Board of Trustees 2004 & 2005**

**President**
*Dr. Ramakrishna Seethala*
17 West Kincaid Drive
Princeton Junction, NJ 08550
(609) 936- 9195
president@tfas.net

**Vice-President**
*Dr. Premanand Nandiwada*
15 Mocking Bird Ave.
Colts Neck, NJ 07722
(732) 683-0827
vicepresident@tfas.net

**Secretary**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-7705
secretary@tfas.net

**Treasurer**
*Dr. Rathnam Chaguturu*
3 Edith Court
Princeton Junction, NJ 08550
(609) 275-9521
treasurer@tfas.net

**Annual Events**
*Dr. Janani Krishna*
(732) 957-0404
jananikrishna@comcast.net

**Youth Services**
*Mrs. Madhavi Vemuri*
(732) 251-4983
vemurisr@aol.com

**Membership Services**
*Mr. Pingali Subba Rao*
(973) 635-2467
membership@tfas.net

**IT Services**
*Mrs. Manju Bhargava*
(973) 983-0596
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor:** **Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Mr. Anantha Sudhaker Uppala-Production Support; Mrs. Radha Kasinadhuni-Essays & Community News; Syamala Dasika-Stories; Viadehi Sasidhar-Poems
**Editorial Committee:** Dr. Ramakrishna Seethala, Mrs. Manju Bhargava, Dr. Prasad Chodavarapu, Mr. Diwakar Peri, Dr.Pemmaraju Venugopala Rao.


## మా మాట

తెలుగుజ్యోతి సంపాదకవర్గంలో కొందరికి కొన్ని ప్రత్యేక బాధ్యతలు అప్పగించాము: అనంత సుధాకర్ - I.T.- ప్రచురణ; రాధ - వ్యాసాలు-వార్తలు; శ్యామల - కథలు; వైదేహి - పద్యాలు-గేయాలు. మీరు పంపే రచనలను మటుకు నాచిరునామాకే పంపండి. రచనలమీద మీఅభిప్రాయలనుకూడా అప్పుడప్పుడు రాస్తూండండి.

నాఉద్దేశంలో అమెరికాలో, మనసభ్యులలోనే చాలమంది కథలు, గేయాలు రాసేవారున్నారు. ఈమధ్య కొంతమంది క్రొత్త రచయితలు ముందుకువచ్చి తెలుగుజ్యోతికి తమరచనలను పంపుతున్నారు. కొంతమంది పాత రచయితలు (రి)టైరు అయిపోయినట్టున్నారు. మీరుకూడా మీఅభిమాన రచయితలకు తెలుగుజ్యోతి గుర్తుచేసి వారిరచనలను ప్రోత్సహించండి. మీపిల్లలచేత ఇంగ్లీషులోనైనాసరే వారివిషయాల గురించి రాయమనండి. ఇది మనందరి పత్రిక. ఈపత్రికను ఎలా వినియోగించుకోవాలో మనచేతుల్లోనే ఉంది.

ఈమారు కూడా రాధ కాశీనాధుని, రామకృష్ణ దశిక చాల రచనలను టైపుచేశారు. ధన్యవాదాలు.

- భావరాజు మూర్తి.

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట -- | 3 |
| From the President -- | 5 |
| అమెరికా ఇల్లాలి ముచ్చట్లు - శ్యామల దశిక | 7 |
| మెఱపులు: -- వేమూరి వేంకట రామనాధం | 10 |
| ఊహ - శొంఠి శారదాపూర్ణ | 11 |
| సీమంతం - యేలూరిపాటి ఆంజనేయశర్మ | 14 |
| ఇంటింటి రామాయణం - ఇందిర మాలెంపాటి | 19 |
| వంటా-వార్పు - పరిణం లక్ష్మిరావు | 23 |
| సేతుతీర్థవాసా - మార్తి రామాకృష్ణశాస్త్రి | 23 |
| ఇందిర కవితలు - పి.ఎస్. రావు | 23 |
| పెళ్ళిచూపుల ప్రహసనము - సాయిలక్ష్మి | 26 |
| Membership - Matrimonial | 31 |
| Balavihar - Priya Ramachandrula | 34 |
| Ratna Kumar Honored | 34 |
| మాఊరికి యానము-గవరసానసత్యనారాయణ | 35 |
| నేటిసామాజికస్థితి - మలిపెద్ది కృష్ణారావు | 37 |
| ఓంమాతృదేవోభవ - కాశీనాధుని ప్రసాద్ | 37 |


**ముఖచిత్రం:**

**భారతమాతకు జేజేలు-తురగా చలం**


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December




The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# ***LIVINGSTON PEDIATRICS***



Health care needs of *infants, children and adolescents*
Your child's health needs are served quickly and appropriately

***RAMALAKSHMI YERRAMILLI, M.D., F.A.A.P***

**BOARD CERTIFIED IN PEDIATRICS (female doctor)**

**Providing specialized pediatric personal care for over 20 years**

*Affiliated with*

**ST. PETER'S UNIVERSITY HOSPITAL**
**ROBERT WOOD JOHNSON UNIVERSITY HOSPITAL**

***We Welcome New Patients***
***Evening, Daytime and Weekend hours available***

*345 Livingston Avenue*
*New Brunswick, NJ 08901*
*732-246-7171*
***www.livingstonpediatrics.com***

***Over 20 health care insurance plans accepted***
***Fully modernized office with the state of art diagnostic equipment***

*Multi lingual staff*
***(Telugu, Hindi, Gujarati, Spanish)***

## FROM THE PRESIDENT ...

Namaste. We are into the middle of summer, though this summer is little bit hot I hope you all are enjoying the outdoor activities. TFAS has planned many outdoor activities for the summer.

TFAS has great pleasure of hosting the music concert of young multi talented artist from India, Sunitha on Sunday May 29 at Middlesex County Vocational and Technical School, 112 Rues Lane, East Brunswick, NJ. Sunitha and her Orchestra were magnificent and captured the attention of the audience till the end of the performance. Though the concert was in the middle of the Memorial Day weekend, we had about 200 people enjoyed the concert.

TFAS participated in the Indo-American Celebrations at Bridgewater Temple on July 9 and 10 by having a booth. This gave a good opportunity to meet new people to the area and bring awareness of the existence of TFAS and disseminating information about TFAS. Thanks to the Bhargavas (Mohan, Manju and Prashant) and Sunita Kanumury who manned the booth in the scorching sun. We were able to meet more than 100 families and I feel our mission was accomplished in reaching more young Telugu families.

TFAS had the annual summer picnic at Bristol-Myers Squibb park, New Brunswick on July 24, 2005. The weather was extremely nice for a picnic. Over 150 people attended and every one enjoyed the food, entertainment and games. People stayed till the park closing time of 7 PM. Thanks to Manju Bhargava, Sunita Kanumury and the other TFAS trustees for organizing a very nice picnic.

I am saddened to inform the tragic deaths of some Telugus in the community. Hariprasad Reddy Gollapalli was killed on June 3, 2005 in a train accident. Balakrishna was killed in a road accident while he was crossing the road on July 16, 2005. Gudipati Mangaraju, while returning from Pittsburgh met with a car accident on July, 24, 2005 and he was killed in the accident while his wife had leg and hand fractures and son in critical condition. Our deep condolences to theie families. Some times it is getting difficult to contact the nearest relatives/friends in case of accidents and emergencies and thereby loosing valuable time. To facilitate immediate contact to the proper persons, it is a good idea for every one to carry information about emergency contacts in wallets or hand bags.

TFAS raised money for Hariprasad memorial fund donated generously by TFAS members and friends but it took long time to collect the money and meantime his friends took loans for funeral arrangements. To help people who need financial help in the future, if TFAS has reserve fund (for helping the community) it would be more helpful for the victims and their families. TFAS should start a special fund for community services.

TFAS is making a maiden attempt to conduct Tennis Tournaments for all age groups in this summer. Dr. Munirathnam Chaguturu, TFAS treasurer took the initiative in organizing this event and he did a superb job as witnessed by participation of many girls, boys and men. The youth Tennis competitions took place on July 24, 2005 and the adults tourney will be on August 7, 2005. I hope this will be a TFAS annual event.

This year Federation of Indian Associations (FIA), NY, NJ, CT is celebrating Silver Jubilee India day parade in Manhattan, New York on August 21, 2005. TFAS will be participating this parade with a Float along with TLCA depicting Andhra Pradesh. Please come and join us supporting the float and enjoy the parade and other cultural activities following the parade, a Musical evening on August 20, 2005 at State Theater, New Brunswick, NJ and Banquet Reception on Monday August 22, 2005 at Royal Albert's Palace, Fords, NJ. There will be a parade in New Jersey on August 28, 2005. For further details about both parades please see tfas.net or fianynjct.org.

This year Deepavali celebrations will include competitions in classical, semi-classical and folk music and dances, arts and food preparations (sweets & savories) in October 2005. Interested people in participating and conducting the competitions please contact the trustees for further details. Details also will be posted in the tfas.net. - Ramakrishna Seethala

## COMMUNITY NEWS

Raghu Ram Seethala, son of Dr. Ramakrishna and Ratna Seethala graduated with a M.D. degree and is a Cum Laude form Jefferson Medical College, Thomas Jefferson University, PA on 6/2/05. He was elected to the Alpha Omega Alpha Medical Society. Raghu graduated with a B.S. from The Pennsylvania State University. He is doing first year transitional residency at Frankford Hospital, PA and will move to Mt. Sinai Hospital, NY to continue Residency in Emergency Medicine.

Rani Deepa Nandiwada daughter of Drs. Lakshmi and Premanand Nandiwada graduated from Stern Business School, NY in June 2005. She is doing research in Heart Transplantation surgery group at Mt. Sinai Medical School, NY. She is interested in pursuing graduate studies in medicine.

Archana Pasupuleti, daughter of Drs. Satyanarayana and Sasikala Pasupuleti graduated from Stanford University, CA with a B.A. with Human Biology as major and Economics minor. She was actively involved in fund raising for Aids Victims and she served as the executive director of Stanford Aids program. She worked one summer in Aids Clinic at Chenni, India. She won Stanford fellowship to work for a philanthropic organization. She choose to work at Robert-Wood Johnson Foundation Health Care. She will be pursuing graduate studies in medicine.

Sangeetha Lakshmi Kolluri, daughter Girija and Ram Kolluri graduated from University of Chicago on 6/11/05 with a B.S. with Pre-medicine as major. She was a National Merit Scholarship recipient. She did double concentrations in Cell molecular biology & microbiology. She was a Research Intern, Pediatric Endocrinology, University of Chicago Hospitals and contributed her research towards her Senior thesis project. Sangeetha's passion is in research in medical field and became a member of SigmgXi a national organization for scientific research. Currently Sangeetha is working as a research assistant at University of Illinois. She will be pursuing graduate studies in medicine starting from Fall 2006.

(Continued on Page 16)

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

**RAJEEV K. UPADYA, DMD**

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***

**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

*Capsule (Camera-Pill) Endoscopy*
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
*Breath Tests for Ulcer Bacteria (H.Pylori)*
*Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy*


**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**
**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

# లక్కీ గళ్

- శ్యామల దేవి దశిక, North Brunswick, NJ




మనవాళ్ళందరిని చూసి ఏళ్ళయిపోయింది. ఒకసారి వెళ్ళివద్దాం అంటే వినిపించుకోరేం? నాకు తెలుసులేండి, మైళ్ళకు మైళ్ళు కారులో అంటే రెడీ అవుతారుగాని, విమానప్రయాణం అంటే విసుగు మీకు, అందుకే తాత్సారం చేస్తున్నారు. flight లో అందరం వాళ్ళిచ్చిన ఫుడ్ తిని హాయిగా నిద్దరోతే, మీరుమాత్రం వుపవాసం చేస్తూ కళ్ళల్లో వత్తులు వేసుకున్నట్లు అలా కూర్చుంటారయ్యే. గొప్పగా అమెరికా అయితే వచ్చారుగాని adjust అవడం మాత్రం తెలీదు మీకు. నామటుకు నాకు విమానంలో అంత ఎత్తులోనుంచి వెళుతూ, ఆ వెండికొండల్లాంటి మబ్బుల్ని చూస్తుంటే భలే thrilling గా వుంటుంది! విమానంలోనుంచి దూకిపోయి ఆ మబ్బులమీద పరిగెత్తి ఆడుకోవాలనిపిస్తుంది!

మీరు మన పెళ్ళి ఇలా అయిందోలేదో చెప్పాపెట్టకుండా అలా అమెరికా వచ్చేసారు. ఓ ఏడ్దర్థం తరువాతనుకుంటాను, మానాన్నకు వుత్తరం రాసిపడేసారు పిల్లను పంపమని. నన్ను మీదగ్గరకు పంపించడానికి అటు మీవాళ్ళు, ఇటు మావాళ్ళుకలిసి మంచిరోజు కోసం చూడ్డం మొదలుపెట్టారు. అప్పట్లో మీరంటేనే భయంగా ఉండేది.

దానికితోడు అమెరికా గురించి ఆవగింజంతైనా తెలియదు నాకు. అయినా ప్రయాణం ఎప్పుడా అని ఎదురు చూసాను ఎందుకో తెలుసా? అసలు సంబరమల్లా విమానం ఎక్కబోతున్నాననే. విమానం అంటే మీకు వెగటు కానీ నాకు మాత్రం చిన్నప్పటినుంచి బోలెడంత ఇష్టం!

నా చిన్నతనంలో విమానం చప్పుడు వినిపిస్తే చాలు, పిల్లలం అందరం వున్నపళాన బయటికి పరిగెత్తేవాళ్ళం. మెడలు పైకెత్తి కళ్ళార్పకుండా ఆ విమానం కనిపించినంతమేరకు వెళ్ళేవాళ్ళం. మీకు తెలుసోలేదో విమానం చప్పుడు వినిపిస్తున్నా, చుక్కల్లే అకాశంలో ఎక్కడో వెళ్ళే విమానాన్ని వెతికి పట్టుకోవడం అంటే మాటలుకాదు. దానికి చాలా టాలెంటుండాలి! మీలాంటివాళ్ళకు చేస్తే చాతకాదు! ఒకసారి నేను చెరువునుంచి నీళ్ళుతెస్తూ విమానం చప్పుడు విని పైకిచూసాను. ఇంకేముంది దభేల్ మని బిందెకాస్తా పడిపోయింది. బిందె పడితే పడ్డది కానీ మొత్తానికి విమానం కనిపించింది! ఏమిటీ మీ వాళ్ళేం అనలేదా అంటారా? అనటమేమిటీ బంగారంలాంటి బిందె సొట్ట పెట్టినందుకు వీపు విమానం మోత మోగితేనూ. అయితేనేం ఇట్స్‌వర్తిట్!

ఒక్కొక్కసారి పిల్లలమే కాకుండా పెద్దవాళ్ళుకూడా వచ్చేవాళ్ళు, విమానం చూడ్డానికి. ఒకసారి ఏమైందనుకున్నారూ, మాఇంటికి రెండిళ్ళ వతల లక్ష్మమ్మగారని బామ్మగారు వుండేవారు. వయసుకు బామ్మగారైనా, భలే హుషారుగా వుండేది. మా అందరికి అవిడ చేగోడీలు, గవ్వలు, అప్పుడప్పుడు సున్నుండలు కూడా పెడుతుండేది. మీకు చెప్పానోలేదో వామనగుంటల ఆట ఆవిడ దగ్గరే నేర్చుకున్నాను! మధ్యాన్నంపూట ఏమీతోచకపోతే ఇద్దరం కూర్చొని చింతపిక్కలాట ఆడుకొనేవాళ్ళం! ఏమిటీ అంటున్నారూ పాయింటు వదిలేసి పక్కదార్లు పడుతున్నానా? ఇదిగో వస్తున్నా, ఒకరోజు వంటింట్లోవున్న బామ్మగారు విమానం చప్పుడూ, పిల్లల అరుపులు విని గబగబ ఆ మడిబట్టతోనే వచ్చింది విమానం చుడ్డానికి "ఎక్కడ్రా" అంటూ. మాతో సమానంగా విమానం ఎక్కడుందో వెతికిపట్టుకోవడానికి పైకి చూడ్డం మొదలుపెట్టింది . మొత్తానికి పట్టేసి "ఇదిగోన్రా విమానం" అంటూ మాకు చూపించబోయే హడావిడిలో ఆవిడ మడిబట్ట కాస్తా ---- గోవిందా!!

ఏమిటీ ఇవ్వాళ విమానాల విందేనా, అసలు వంట ఏమన్నా వుందా అంటారా? భలేవారే ఇదిగో క్షణంలో వడ్డించెయ్యనూ! ఇదిగో, చిన్నమాట - ఎక్కడో మబ్బుల్లో దాక్కొని ఆకాశాన్నంటుకొని వెళ్ళే విమానాన్ని కుతూహలంగా చూసిన ఓ పల్లెటూరిపిల్ల అదే విమానంలో ఆకాశంలోకి ఎగిరి ఆ మబ్బుల్ని చూసి పరవశించి పోతున్నదీ అంటే, షి ఈజ్ ఎ లక్కీ గళ్!!

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
**(908) 822-1181**

*OPEN - Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES



FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# మెఱుపులు: కలిమి, కలత

- వేమూరి వేంకట రామనాధం, న్యూయార్క్

అప్పుడప్పుడు ఇండియా వెళ్ళి రెండు మూడు వారాల గాలి తిరుగుడులో గడిపి వచ్చిన వారికి ప్రధానంగా తోచేది ఇండియాలో కలిమి ఎగప్రాకుతున్నదని. ఇది నిజమే, అంకెలు రుజువు చేస్తాయి. దేశం సమగ్ర ఆదాయం ఏడాదికేడాది పెరుగుతూనే ఉన్నది. విదేశద్రవ్య నిధులు కూడ పేరుకు పోతున్నాయి. రూపాయి విలువ ఏ ఏబదికో వెడుతుందని కొన్ని యేండ్ల క్రింద ప్రజ పొందిన భయం కల్ల అయింది; ప్రస్తుతం 43 మట్టానికి వచ్చింది. ఉద్యోగుల జీతాలు నింగి నంటుతున్నాయి. నేను విశ్వవిద్యాలయం నెలకు 1,300 రూపాయలలో విడిచాను. ఈరోజు 25,000 రూపాయలు నెలకు గడిస్తున్నారు, అదృష్టవంతులైన ఆచార్యులు, కంపెనీ నిర్వాహకుల జీతాలు సరేసరి.

ఎటు చూసినా "అంబరచుంబి" అన్నట్లు భవనాలు లేస్తున్నాయి. మూడేండ్ల క్రింద నేను చూసిన యం. ఇ. యస్. కాలనీ , నారాయణపురంలో, అక్కడక్కడ నాలుగు ఇళ్ళు ఉండేవి, చుట్టు దుమ్ము, మురికి గుంటలు. ఈనాడో ఒక్క అంగుళం ఖాళీ లేకుండా మేడలు లేచి ఉన్నాయి, నాకన్నులను నేనే నమ్మలేక పోయాను.

హైదరాబాదులో ఆటోమీద వెడుతుంటే, ఎటు చూసినా, ఏదో ఒక అంతస్తు మీదనైనా సరే, కాలేజీయే, పైగా పి.జి.కాలేజి, ఇక యల్.కె.జి. విద్యాసంస్థల మాట చెప్పనక్కరలేదు. సరిగా నడక రాని బాలబాలికలు నెక్ టై బిగించుకు బూట్లమోతతో పరుగెత్తుతూ ఉంటారు.

ఇన్ఫర్ మేషన్ టెక్నాలజీలో కొన్ని నగరాలు ఉదాహరణకు బెంగుళూరు, హైదరాబాదు- ప్రపంచ శ్రేణిలో ఊరేగగల ప్రావీణ్యం సంపాదించు కొన్నాయి.

ఇన్ని గొప్పలు ఆర్జిస్తున్న ఇండియాలో కలిమి పెరుగుతున్నదని మనం ఆనందపడవచ్చును. అయితే - తొలుదొల్తగా: సమగ్ర ఆదాయం ఏశాతంలో పెరుగుతున్నదో, సగటు ఆదాయం అదే శాతంలో పెరగటంలేదు. ఇదేమీ గారడీ కాదు. పంచుకునే జనాభా పెరుగుతూ ఉండటంచేత యీదుస్థితి సంభవిస్తోంది. పెద్ద జనాభా గల చైనాకు మనకు ఒక ప్రముఖ వ్యత్యాసం ఈ సందర్భంలో గ్రహించాలి. అక్కడ జనాభా నియంత్రణ ఫలవంతంగా జరుగుతున్నది. ఎన్నో ఏండ్లుగా ఇండియాలో, పైకి మోత చేసినంతగా నిజానికి కుటుంబ నియంత్రణ జరుగుతున్నట్లు తోచదు. ఈ కారణంగా జాతీయ ఆదాయం పెరిగినంత ప్రస్ఫుటంగా సగటు మానవుని సౌభాగ్యం వృద్ధి కావటంలేదు.

ఈ కొఱతకు తోడు మఱొకటి - ఆదాయ విషయకంగానే. మొత్తం పెరుగుతోంది, బహుశః సగటు కూడ కొంతగా పెరుగుతున్నది కాని, జనవర్గాల మధ్య ఆదాయ విషయకంగా అంతరాలు పెరుగుతున్నాయి. వ్యక్తిగత ఆదాయ వ్యత్యాసాలు పెరగటం దేశ సౌష్టవానికి, తుదకు రాజకీయ పటిష్టతకు దెబ్బ. పెరుగుతున్న మన కలిమి లో ఇదొక బలవంత మయిన కలత.

ఇది మఱొక విధంగా కూడ విశ్లేషించ వచ్చును. మొత్తం జనాభాలో సుమారు 30 శాతం కొంచెం అటు ఇటుగా పేదరికము గీతకు క్రింద ఉన్నదని అంచనా వేయ బడుతున్నది. ఈ అంకె చాల ఏండ్లుగా దాదాపు అలాగే నిలిచియుంది. కలిమి పెరుగుతున్నదన్న సంతోషం, ఈ సంఖ్య తగ్గటంతో కలిసి యుంటే ఎంతో శ్రేయస్కరం; కాని అలా కాక, ధనవంతులు ఇంకా ధనవంతులై, తక్కువ వారు ఇంకా తక్కువవారు కావటమే గాక, నిరుపేదరికంలో మ్రగ్గియున్న ప్రజ సంఖ్య దాదాపు ఎప్పటిలా నిలిచియున్నదంటే, ఇది మన కలిమికి తోడుగా కలతయేగదా!

ఇంత వఱకు ఆదాయ విశ్లేషణ చేశాము. ఇక సాధారణ జీవిత రంగానికి వద్దాము. పైన చెప్పినట్లు మేడలు పైకి లేస్తున్నాయే కాని, అందులో నివసించే వారికి కావలసిన నీరు దొరకటంలేదు. నాకు నిశ్చయంగా తెలిసిన హైదరాబాదును గుఱించి చెబుతాను. నా స్నేహితుడొకడు - విశ్రాంత - ఆచార్యుడు, ధనవంతుడే నీటికోసం పడే అవస్థ చూడండి. ఒక టాంకరు - తన అదృష్టం బాగుంటే - వస్తుంది. 250 రూపాయిలకు . ఒక విడత నీరు పోయించుకుని "సంపు"లో నిల్వ చేసి, విద్యుచ్ఛక్తి సాయంతో తన యింటిలోని పైపులకు మొదలైన వాటికి నీరు సరఫరా చేసుకుంటాడు. నెలకు మూడు సార్లు ఈ అవసరం. మధ్యలో అతిథులు వచ్చినా, ఏదైనా ఉత్సవం జరిగినా, ఎక్కువ నీరు కావలసి ఉంటే, వారి అదృష్టం అంతే. పైగా ఆ- టాంకరు వాడు తనను ఆదుకున్నట్లు ప్రవర్తిస్తాడు. అవును గిరాకీని బట్టిగదా వ్యాపారి వైనం !

పై కథ త్రాగే నీటికి చెందదు. అది యింకొక తతంగం. మ్యునిసిపాలిటీ వారు ఏరెండు రోజులకో కొంత "త్రాగేనీరు" వదులుతారు. అది ఏనాడు ఏవేళకు వస్తుందో తెలియదు. ఒక్కొక్కనాడు ఏ అర్ధరాత్రి వేళనో వస్తుంది. అందువలన గృహస్థులు మేల్కొని అయినా ఉండాలి, లేదా పంపు వదలి పడుకుంటె, ఆమోతకు లేస్తారు. జీవితం ఎంత నీరసంగా అయి పోతున్నదో చూడండి -- అటు కలిమి పెరుగుతూనే.

రెండు మూడేండ్ల క్రింద నాకు అర్థం అయ్యేది కాదు, "త్వరగా రావయ్యా, నీళ్ళు వస్తున్నాయి" అన్న వాక్యం. క్రమంగా దాని భావం తిరుమలేశుడు చెప్పకుండానే నాకు తెలియదొడగింది.

నేను విజయవాడవెళ్ళినప్పుడు రిక్షాలో పోతూ కాలువ గట్టున అగ్గిపెట్టెలలాంటి గుడిసెలలో నివసించే ప్రజను చూస్తూ, ద్రవించే నా మనస్సును కుదుట పఱుకో లేక బాధ పడతాను. ఒక ఏడు కాదు, ఇప్పటికి ఎన్ని యేండ్లుగానో! వారికి కాలువ నీరే గతి,

అది ఇప్పటికే నాచు పట్టి నీలంగా అయిపోయింది. త్రాగటానికి స్నానానికి, మరి యేపనికైనా అదే వారికి లభ్యమయ్యే నీరు.

తిరిగి డబ్బు ఉన్నవారి వంక చూతాము. త్రాగేనీరు సరిగా దొఱకదని నీటి సీసాలు కొనుక్కుంటారు. రైలులో ప్రయాణం చేస్తుంటే దాదాపు ప్రతి ప్రయాణికుని చేతిలోను ఒక మంచి నీటి సీసా ఉంటుంది. ఎంత అభాగ్య పరిస్థితి ! అంత కన్న దారుణ మేమంటే, మధ్యమధ్య ఈ సీసాలలోది "మంచి" నీరు కాదని, దానిలో పురుగులో నాచో ఉన్నదని కేకలు వినిపిస్తాయి. ఇది వ్యాపారుల కలిమికి, ఉపయోగదారుని కలతకు ఉదాహరణం.

ఇలా చెప్పుకు పోవచ్చు గాని ఒకటి రెండు మాత్రం ఇతర విషయాలు తెలియ చేస్తాను.

హైదరాబాదులో - ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య పట్టణంలో - ఆటో మీద అరగంట సేపు ప్రయాణం చేస్తే చాలు కన్నులెఱ్ఱబడటం, గొంతు బిగిసిపోవడం, ముక్కులు చీదటం మొదలయిన అనారోగ్య పరిస్థితులు తటస్థిస్తాయి. మఱి ఏ అరగంట పొడవునో బస్సు కోసం నిలబడే వారిసంగతి?

సరే ఇలాంటి వాతావరణ దౌర్భాగ్యం న్యూయార్కు వంటి నగరాలలో కూడ ఉంది గదా అని సరి పెట్టుకుందాం. హైదరాబాదు వంటి నగరాలలో ఎన్నో బాటల ప్రక్కన మురికి గుట్టలు పేరుకుని ఉంటాయి. పక్షులు, కాకులు, కుక్కలు, అవి కెలుకుతూ వాటి చెడును విస్తరిస్తాయి. పెద్ద సంచులతో నిరుపేదలు- పెద్దలు, పిల్లలు - వాటిలో ఏమైనా తీసికోదగిన వస్తువులు, ముఖ్యంగా ప్లాస్టిక్ సంచులు ఉన్నవా అని దేవుళ్ళాడుతూ ఉంటారు.

ఇది వ్రాయటం ఎగతాళికి కాదు. నిజానికి మనస్సు చెదిరి, కలిమి ఎదుగుతున్న భారత దేశంలో పరిస్థితి యిది యేమా అన్న విచారంతో వ్రాస్తున్నాను. ఈ "మురికి" వలన తుది ఫలితమేమంటే, ప్రజలకు అనారోగ్యం. దానిని నివారించు కొనటానికి, వ్యయము, బాధ. ఒక ప్రక్కన కలిమి ఎదుగుతూ ఉంటే , మఱొక ప్రక్కన ఖర్చు ఎదుగుతున్నది. వ్రాయవలె నంటే యింకా యెన్నో విషయాలు ఉన్నాయి. కాని యిక్కడితో ముగిస్తాను.

ఈ వ్యాసానికి నీతి యేమంటే: మన దేశాన్ని ఎగతాళి చేయటము కాదు, మన దేశము యొక్క నిశ్చయమైన శాశ్వతమైన అభివృద్ధి కోసం అందరు పాటుపడవలెనని, కేవలం నాలుగు డబ్బులు జేబులో వేసికొనటమే తమ జీవిత పరమార్ధం కాదని, నొక్కి వక్కణించటానికి. పైకి ధనికంగా అభివృద్ధి చెందుతున్నా, ఆరోగ్య విషయంలో, జీవిత - అవసరాల సరఫరా విషయంలో మనను కలత ఎంతగానో వెంబడిస్తున్నది. ఇలాంటి కలత లేని కలిమిని మనం కోరుకోవాలి, చేకూర్చుకోవాలి.

## " ఊహ "

వచ్చింది నా వీటి కాలోచనొకటి
పుట్టంచ ' నే ' లేను పుట్టించలేదు
మర్త్యపు వాటాలు చూడగా తలచి
భూలోక కవాటాల్తెరవగా నెంచి
వచ్చింది నా వీటి కాలోచ నొకటి.
ఊహ ఊహంటారు. ఇదికాదె ఊహ!
దీని పుట్టుక వేళ నే నెక్కడున్నాను?
తప్పటడుగుల వేళ చేయూత నీయ
తప్పటడుగుల వేళ తర్జనిని బట్ట
నేనెక్కడున్నాను? ఎక్కడున్నాను?
విశృంఖలత్వమే నిజ గరిమ కాగా
ఒడలి వీధుల్లోన విహరించు తాను.
ప్రకటనలో వికటాలో రెండు తానైంది.
'వలదన్న' ఊహ 'ఔనన్న'నూ ఊహె
'లేదన్న'నూ ఊహె తా నేది కాదు?
అడుగు ముందుకు వేయ గోయి తానౌను
వెను దిరుగబోవ పెను భూతమైతోచు
నన్నడిగి రాలేదు నేను రమ్మన లేదు.
ఎందుకిటు వచ్చిందో పుట్టినిల్లేదో?
ఏవీధి తిరిగిందో! ఏతిండి తిందో!
తన గోత్రమేదో పాపమా ఋషులెవరో!
ఆవల భాగీరథి దరి బావుల ఆ జలమని కద!
తులసి కోటకి ప్రక్క బావిలో నీళ్ళు
చేదికో! పోసికో! మరి కొన్ని నెత్తిని!
ఉండి ఉండదులె లేకుంటె ఇటు రావు.
నీ వెంట ఎవరది నీ చెలిమి కాళ్ళా
ముసు గేసుకునేరు బుద్ధి దోషాలా
గుమ్మాని కవతలనె నిల్చుండ బెట్టు
పోని పాపమ్మని రానిస్తి నా నే
అద్దాలో నిలువులో నామాలు పెట్టి
మత మంటు గిత మంటు కూర్చుండ బెట్టి
మెడను చేర్చేరు చిరునామాల పలక
వ్యర్థ గీతుల నాలపిస్తే భగ్గన
వేడి నీళ్ళ కాగు క్రింద పారేస్తా
శుద్ధి చేసి చిరు దీపం వెలి గిస్తా
అనవసాన ఊహలనిటు నాయింటికి
రానివ్వను ఏనాటికి రానివ్వను
రాయించగ తావస్తే మిన్నె మిన్నతి
నిస్తే రెప్పము కాగల రూఢి నౌత
విచ్ఛాయల గులక రాళ్ళు నాకేలో!
వారిణ మటు చేతపట్టి పారేస్తా!
విన్ను వన్నె లిట నింపగ రానిస్తా!
ఎద పుట్టేట్టి ఊహల సర్వస్వం
పూర్ణ మదం పూర్ణమిదం పూర్ణాత్
పూర్ణ ముదచ్యతే పూర్ణస్య పూర్ణ
మాదాయ పూర్ణ మేవావశిష్యతే!

\- శాంతి శారదాపూర్ణ

# S. V. Tech Inc.

**SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES**
**143-02 45 Avenue, Flushing, NY 11355-3536**
**Tel: (718) 886 4077 Fax: (718) 886-7007**
**E-mail: svt2001@aol.com**

- **Hiring Skilled & Experienced Software Consultants**
  with more than one year Project experience in:
  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.

- We also Conduct Review / Fresh up Classes for
  **Interview Preparation and Placement** in some of the Technologies above.
- Competitive compensation with broad range of benefits
  **Including in-house training and continuing education.**

- H 1B - Visa processing.
- H 1B transfers / conversion to H 1 B for the qualified.
- **Green card** processing for right candidates.
- Attractive referral fee.
- **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.

**Dentistry For All Ages**

**Family Dentist**

**Member of ADA & NJDA**

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

# DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

| | |
|---|---|
| **Digital Radiography:** | Fast & Safe X-rays With Less Radiation |
| **Preventative Care:** | *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment* |
| **Oral Surgery:** | Surgical & Non-Surgical Extractions |
| **Endodontic Therapy:** | *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy* |
| **Periodontal Therapy:** | Soft Tissue Management with Prodentec Ultrasound Scalers |
| **Prosthetic Dentistry:** | Metal Free Partials, Complete Dentures & Night Guards |
| **Cosmetic Dentistry:** | *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges* |

- **Affordable Quality Dental Care For Entire Family**
- **Special Courtesy For Patients Without Insurance**
- **Gentle Care for Sensitive Patients**
- **Personalized Care for All Ages**
- **Most Insurance Plans Accepted**
- **Senior Citizens Discount**

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

# 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

# " సీమంతం "

- యేలూరిపాటి ఆంజనేయశర్మ

## ఆచారాలు - ఆంతర్యాలు

కబుర్లు బాగా చెప్పేవాణ్ణి చూసి "కబుర్లు ముందుపుట్టి తరువాత వీడు పుట్టాడు" అంటూంటాం. వ్యక్తి పుట్టుకకు ముందే అతని తెలివితేటలు వికసించటం సాధ్యమా? సాధ్యమేనంటున్నారు శాస్త్రజ్ఞులు.

ఏ తల్లైనా నవమాసాలు మోసి కంటుంది సంతానాన్ని. మూడవనెలలో గర్భవతిగా ఖాయమవుతుంది ఏ స్త్రీ అయినా. తెలిసేది మూడోనెలలో అయినా అప్పటికే గర్భంలో పిండానికి రెండు నెలల వయసు నిండింది.

ప్రాణి రెండు నెలలుగా జీవిస్తోంది, వికసిస్తోంది, ఎదుగుతోంది, ఏదో గ్రహిస్తోంది తల్లినుండి/తల్లిద్వారా. భాష ఉంటే భావాన్ని తెలియజేయవచ్చు. తనదగ్గర మనమెరిగున్న భాష ఇంకా లేకపోవచ్చు, కాని భావాలున్నాయి. హృదయముంది. ఆ హృదయ భాష తల్లికే తెలియవచ్చు, బహుశా, కనీసం అస్పష్టంగానయినా. 4/5 నెలలనుండి పరిసరాలను అర్థంచేసుకోవటం మొదలవుతుంది. మన, తన తెలియటం ఎరిగున్న గొంతుల్ని, తరచు వినబడే గొంతుల్ని గుర్తించటం (ముఖ్యంగా తల్లి, తండ్రి) లాంటివి మొదలవుతాయి. కొన్ని శబ్దాలు తరచు వినగా ఇంపైనవిగా మారటం, కొన్నింటిని వ్యతిరేకించటం మొదలయిపోతుంది.

"వాడికది పుట్టుకతో వచ్చిన విద్య" అంటాం. వెన్నతో అబ్బిన విద్యలు, ఉగ్గుపాలతో వచ్చిన విద్యలు కొన్ని ఉండొచ్చు. ఏమైనా గర్భంలోనుండే విద్య నేర్వటం ఉంది. అదేదో రష్యానుండి విడిపోయిన ఓ దేశంలో పుట్టకముందే బిడ్డల్ని చేర్చుకునే కాన్వెంట్లున్నాయట. అంటే, సీటు రిజర్వు చేసుకునే వ్యవహారం కాదు. 4/5 నెలల గర్భవతుల్ని అందులో చేర్చుకుంటారు. వాళ్ళు పుష్ బ్యాక్ కుర్చీల్లో రిలాక్స్డుగ కూర్చొని (అదే, పడుకొని) 2/3 గంటలు గడిపి రావాలి. అలా వారానికి 2/3 సార్లు. అప్పుడు వాళ్ళకి, ఆ రూముల్లో ఒక క్రమ పద్ధతిలో కొన్ని కొన్ని సంగీత ధ్వనులు, శబ్దాలు, మాటలు వినిపిస్తారు. అలా విశ్రాంతి తీసుకొని వచ్చేయటమే తల్లులపని. కడుపులో పిల్లలు వాటిని నేర్చుకుంటున్నారుట. ఆ తర్వాత, పుట్టిన ఆ పిల్లలు మంచి వికసిత మనస్కులై, మేధావులవుతున్నారుట. అన్నింటినీ గబగబ నేర్చేసుకుంటున్నారుట . అంతదాకా ఎందుకు? హైదరాబాదులో ("శ్రీ లేఖ" అనుకుంటా పేరు) ఇటీవలే మాటలు కూడ పూర్తిగా రాకుండానే అనేక రాగాల పేర్లు చెప్పటం చూశాం. దానికి కారణం ఇంట్లో తరచు వినబడే సంగీతం కేసెట్లు పాటలు అనికూడ విన్నాం.

అభిమన్యుడు పద్మవ్యూహాన్ని కడుపులో ఉండే నేర్చుకోవటం, ప్రహ్లాదుడు గర్భంనుండే అష్టాక్షరిని అందుకోవటం, తార గర్భంలో ఉన్న బుధుడు బృహస్పతి తేజస్సును తిరస్కరించటం లాటి పురాణగాథలన్నీ ప్రపంచ శాస్త్రజ్ఞుల పాఠ్యగ్రంథాలుగానో, అధ్యయన విషయాలుగానో మారతాయేమో చూడాలి మరి!!

గర్భస్థశిశువు యొక్క మానసికవికాసానికి పనికొచ్చేలా "సీమంతం" నిర్వహించటం మన ఆచారాల్లో ఒకటి. నిజానికిది ఆంధ్రలో ఆడవారి వ్యవహారంగా మిగిలిపోయినా, తమిళనాట ఆచారంగా మిగిలుండటం ఆనందదాయకం. ఇక్కడ అందరూ (ఫంక్షన్గానైనా) చేస్తున్నారు. ఇదీ సంతోషమే. 4/6/8 మాసాల్లో ప్రథమగర్భ సంస్కారద్వారా సర్వగర్భ శుధ్యర్థం అంటూ సంకల్పించి సీమంత ప్రక్రియ నారంభిస్తారు. కొందరిళ్ళలో 7/9 నెలలు వంశాచారంగా వస్తున్నాయి. ఏమైనా 4 తరువాత అనేది నిజం.

పూజలు, పుణ్యాహవచనాలు, మంత్రాలు చాలానే ఉన్నాయి. ఆయా మంత్రాల అర్థాలు గ్రంథాలవుతాయి, వ్యాసాలు కాదు. అవి వేదజ్ఞులద్వారా లభించవచ్చు. సీమంతంలో ముఖ్యంగా రెండు ప్రక్రియలున్నాయి. శలాలు, అనగా ఏదుపందిముల్లుతో నాభి దగ్గర మొదలుపెట్టి నడినెత్తి మీంచి వెనక్కి గీత గీసినట్లు పాముకుంటూ వెళ్ళటం ఒకటి (సీమంతం అంటే పాపిడి అని అర్థం). ఈ ప్రక్రియ ద్వారానే ఈ తతంగానికి సీమంతం అని పేరు స్థిరపడిఉండవచ్చు. ఆ ముల్లుకు మేడికొమ్మను, 3 దర్భకట్టలను జతపర్చటంకూడ కద్దు. తరువాత "వీణావాదన" వినిపించాలి. అవి నిపించేటప్పుడు కొన్ని మంత్రాలున్నాయి. యవలను ముడిగా కట్టి ఆమె సిరస్సున బంధించాలి. ఇది ఒక అభిచారిక ప్రక్రియ కావచ్చు. (అభిచారిక విషయాలు తరువాత చూద్దాం). వీణాశ్రవణానికి పై గర్భవతీ పాఠశాల/ప్రయోగశాలకు ఏదో చుట్టరికం అనిపించటంలేదూ?

"పూలు ముడిపించటం" అంటారు ఆంధ్రులు. పాపిడి తీసిన జటను పూలు అలంకరిచించటం తరువాతి పని కదా. ఆ పదం అక్కడ మిగిలి ఉండవచ్చు. ఆ అలంకారంలో భాగమే గాజులు తొడిగించడం. లయబద్ధమైన ఆ గాజుల చేతికదలికలతో వచ్చే శబ్దాలతో శిశువు ఆనందిస్తుంది. పుట్టిన వెంటనే తల్లికీ, ఇతరులకు తేడా తెలియటానికి కూడ ఈ శబ్దాలు సహకరిస్తాయట. గర్భవతుల్ని రామాయణ, భారత, భాగవతాలను విక్రమార్క కథలను, ఇతర వీరగాథలను, అద్భుతగ్రంథాలను , నీతిశతకాలను, మంచి పద్యాలను, శ్లోకాలను, స్తోత్రాలను చదవమని ప్రోత్సహించిన నిన్నటి అమ్మమ్మ, నాన్నమ్మలు గొప్ప శాస్త్రజ్ఞులే మరి. హారర్, టెర్రర్ సినిమాలు చూస్తూ అలాంటి ఉద్దండ పిండాలనే కంటున్న కొందరు తల్లులు ఆలోచించాలీ విషయాన్ని.

మొత్తం మీద సీమంతం చేసేది తల్లికే అయినా ఉపయోగం ఎక్కువ సంతానానికే.

*****

# VIJAYA CORALS

***East Brunswick, NJ***

***Ruby, Emerald, Sapphire, 22ct Jewelry***

***Best Quality Red Italian Coral strands, Roses,***

***Pink Coral Strands, Roses, Jades, Jade leaves***

***Pearls, Gold Stone, Garnets, Lapis etc.,***

***Fashion Jewelry –***

***Necklaces, Earrings, Bracelets & Pendants***

**CALL - VIJAYA**

**TEL: (732) 257 - 1576, Toll Free:1 800 711-1033**

**E-mail:** vijaya@vcorals.com

**Website: www.vcorals.com**




Try our delicious ***North Indian, South Indian, Royal Hyderabadi and Andhra Specialties***.
We serve both Vegetarian and Non-Vegetarian entrées.
**EVENT PLANNING & CATERING for Weddings, Graduations, Birthdays, etc.**


Ganges Authentic Indian Cuisine, 33 Princeton-Hightstown Road (Route 571)
*Princeton Junction, NJ 08550; Tel: (609) 750-1550; www.gangesonline.com*

(Continued from Page 5)

Harini Kanumury, daughter of Dr. Sunita Kanumury graduated from Rnadolph Middle School, NJ from 8th grade and received Presidents Award for Academic Excellence for 6-8 grades.

**Poojitha Kondabolu Miss Andhra Worldwide**

On a dazzling evening of pride and pageantry, on July 8th, Poojitha Kondabolu of New York State was crowned the first "D2R Creations - Miss Andhra Worldwide" in the glittering Grand Ballroom of the Chicago's Drury Lane Theater by Sindhura Gadde Femina Miss-India World 2005. Poojitha who was a runaway winner is a high school senior at Dix Hills, New York. She also won other coveted titles Miss Talented and Miss Photogenic. Poojitha is the daughter of Suresh and Lakshmi (Anju) Kondabolu, president, TLCA, NY. Vyjayanthi Vadrevu of Kennilworth, IL was the 1st runner up and Haritha Bodduluri of Nashville, TN was the 2nd runner up. To be sure, the questions the judges posed and the answers from the contestants crystallized that sentiment and the underlying theme of pageant that the real Miss symbolizes not only good looks but also inward beauty. Diane Cheklich, one of the judges of the pageant asked Poojitha, about how she would handle racism, a pertinent inquiry to an expatriate. Poojitha said "through teaching... because discrimination, prejudice and racism all stem from ignorance" which put her leaps ahead of other contestants. TFAS congratulates Pooja for this great achievement.




In a message to the organizers, Dr. Y.S. Rajasekhara Reddy, Chief Minister of Andhra Pradesh said, "I hope that the Pageant, which is a unique and first-ever event being held for women of Andhra Pradesh origin on a worldwide level, would provide good opportunity to popularize various facets of Andhra Pradesh, its culture and people of its origin with the people of the world."

**TFAS Tennis Tournament**

Dr. Munirathnam Chaguturu, TFAS treasurer is organizing TFAS Tennis tournament for youth and adults. TFAS held its inaugural tennis tournament for youth on Saturday, July 23rd 2005 at the Plainsboro High School tennis courts. It was a visual treat to see our kids play tennis so competitively, and cheered on by Moms and Dads. We had a terrific turnout for the tennis tournament.

| Boys | Points Earned | Girls | Points Earned |
|---|---|---|---|
| Anish Reddy | 580 | Ammu Mandalap | 610 |
| Adarsh Kumar | 460 | Pooja Pallepati | 450 |
| Badal | 400 | Nanditha Mandalap | 440 |
| Prashant Bhargava | 270 | Harika Manne | 240 |
| Aneesh Kumar | 260 | Soujanya Manikonda | 230 |
| Akshay Reddy | 50 | Ramya Gajula | 200 |
| | | Soumya Manikonda | Injury-retired |

The weather was perfect. Both the kids and parents alike had a wonderful time! The spectators were awe-struck with the level of play by these youngsters. Bright future surely beckons in the horizon for these kids. The tournament was played in a round robin format. In the 'girls' category, Ammu Mandalap (610 points) and Pooja Pallepati (450 points) are the first and second place finishers, respectively. In the 'boys' category, Anish Reddy (580 points) and Adarsh Kumar (460 points) are the top finishers. Prize distribution, and trophies to all the participants will be presented during our Deepawali celebrations in October- November 2005.

We could not have done this without the enthusiastic support from the parents, and encouragement from our president, Dr. Ramakrishna Seethala, and TFAS membership-at-large. Special thanks to Raja Karnam and Baburao Yelamanchi for all their help in conducting the tournament. TFAS congratulates all the participants for their sportsmanship, and for a great job well done.

The adult Tennis competitions will be held on August 7, 2005.

**TFAS Picnic at Bristol-Myers Squibb Park**

The 2005 TFAS summer picnic was held on July 24, 2005 at Bristol-Myers Squibb Park, New Brunswick. The picnic was free for all the attendees. The park is very clean with tall trees, basketball, volley ball and soccer courts and many kids rides. This new venue for the picnic was superb place with ample parking very close by, all the amenities and nice shade under big trees. All the picnic attendees liked the selection of the place and suggested to hold picnic at this place annually. Picninc started at noon and people started coming slowly and filled the park by 2 PM. After pot-luck lunch the entertainment and games started. All the adults participated in the music bingo, tug-of war, couples game, Lucky raffle and men had friendly volley ball game and kids had fun games. Kids also had face painting and Mehendi. Tug-of war between boys, girls, between boys vs girls, men's teams and ladies team was a blast of fun. By park closing time several people were still there having fun. Avinash Anand of NY Life provided Ice-cream bars. Manju Bhargava and Sunitha Kanumury organized the picnic very well working all the details very carefully.

**Hariprasad Reddy Gollapalli Memorial Fund**

Hari Prasad Reddy Gollapalli was killed on Friday (June 3, 2005) in a train accident at the Princeton Junction Train Station, NJ. He was just 29 years old. He graduated from SV University-College of Engineering, and received Masters degree from Germany, and came to US for greener pastures.

| Last Name | First | Donation |
|---|---|---|
| Addanki | Hanumantha Rao | $50 |
| Akkapeddi | Jayasree | $25 |
| Amara | Nagaraja/Shobha | $50 |
| Ammu | Venkata/Syamala | $100 |
| Anonymous | | $100 |
| Anonymous | | $500 |
| Avatapalli | Sita | $100 |
| Bhandaru | Sudhakar | $100 |
| Bhargava | Manju | $25 |
| Bhavaraju | Murthy | $100 |
| Chaguturu | Sujatha | $100 |
| Chakrala | Annapurna | $100 |
| Chalasani | Ratna | $100 |
| Chatterjee | Amitabha | $30 |
| Chittoori | Gandhi | $100 |
| Chundru | Rao | $20 |
| Dargar | Ratna | $25 |
| Devulapalli | Sudha | $100 |
| Dichpally | Rajendra | $100 |
| Dixith | Indira | $101 |
| Durbhakula | Seshaphani | $100 |
| Eleswarapu | Syamala | $100 |
| Gabbita | Jagadish | $50 |
| Gajula | Raj | $100 |
| Ganesh | Usha | $100 |
| Gannu | Venkatarajeswararao | $30 |
| Ganti | Suryaprakash | $100 |
| Gedipudi | Puroshotham | $79 |
| Gole | Suvarna & Dilip | $30 |
| Golla | Rajasree | $50 |
| Gollakota | Durgaprasad | $50 |
| Hariprasad's Friends | | $2,500 |
| IACF* | Racherla | $300 |
| ITS* | Venu & Ranga Reddy | $500 |
| Jonnalagadda | Syamala | $50 |
| Jonnalagadda | Ramadevi | $101 |
| Kadiyala | Madhavi | $100 |
| Kambam | Ramesh | $100 |
| Kannan | Kamal | $50 |
| Karnam | Raja | $100 |
| Kasinadhuni | Radha | $25 |
| Kerri | Naidu | $50 |
| Kesavan | Srinivasan | $50 |
| Kodukula | Krishna | $100 |
| Kokkeradda | Prasad | $50 |
| Kolluri | Girija | $50 |
| Kommuri | Siiva | $110 |
| Kudupudi | Vasubabu | $25 |
| Kukkala | Lakshminarayana | $25 |
| Kummala | Visweswara rao | $31 |
| Mallampalli | Sashidhar | $50 |
| Manduru | Lakshmaiah | $50 |
| Manikonda | Radhika | $125 |
| Manikonda | Gowri | $100 |
| Manne | Rama | $50 |
| Mashettiwar | Pratiba & Sharat | $105 |
| Mitapaili | KesavaRao | $20 |
| Muppoor | Mahesh | $50 |
| Nanduri | Pattabhi | $50 |
| Nunna | Ram | $100 |
| Panuganti | Suseela | $25 |
| Parvathaneni | Sridhar | $25 |
| Pasupuleti | Sasikala | $100 |
| Pasupuleti | Avanti | $100 |
| Pidatala | Sridevi | $500 |
| Pillalamarri | Ramakrishna | $100 |
| Pilly | Ashok | $100 |
| Pingali | Subba rao | $50 |
| Pirlamarla | Sekhar | $101 |
| Polepalle | Madhavi | $51 |
| Raghunathan | Prabha | $25 |
| Ramanarayanan | Annapurna | $250 |
| Rani | Krishna | $1,000 |
| Reddy | Vidya | $250 |
| Seethala | Ratna | $100 |
| Seshadri | Krishna | $100 |
| Somavarapu | Prabhakar | $50 |
| Soundaram | Ramaswamy | $25 |
| Srinivasan | Mythily | $25 |
| TAGDV* | | $500 |
| TANA* | | $1,000 |
| TANA Foundation* | | $1,600 |
| Tatagiri | Padma | $500 |
| TFAS* | | $500 |
| Thammana | Chetty | $50 |
| Thungul | Venkat | $25 |
| TLCA* | | $1,000 |
| Vaddi | Rajitha | $50 |
| Vadlamani | Jhansi | $100 |
| Vajipeyajula | Venkat | $25 |
| Vellanki | Jayadev | $50 |
| Vemuri | Sarada | $100 |
| Vemuri | Mahesh | $50 |
| Yalamanchi | Babu Rao | $50 |
| Yalamanchi | Prasad | $100 |
| Yarlagadda | Murthy | $20 |
| Yeluri | Divya | $50 |
| | **Total Collected** | **$16,479** |

*IACF: Indian American Civic Forum (Mercerville, NJ)

*ITS: IT Solutions, INC (Edison, NJ)

*TANA: Telugu Association of North America (US)

*TAGDV: Telugu Association of Greater Delaware Valley (PA)

*TFAS: Telugu Fine Arts Society (NJ)

*TLCA: Telugu Literary and Cultural Association (NY)

TFAS appealed its members and friends for donations to help the family and friends of Hariprasad during this time of grief and hardship. Munirathnam Chaguturu, the fund coordinator TFAS President and the executive team appreciate your generous donations. It is heart warming to see that our community comes together so quickly and so generously to aid the needy.

**Hello Readers!**

As part of its service to our members, TFAS (Telugu Fine Arts Society) will be pleased to publish free of cost the following information about our life members and their families in our flagship magazine, Telugu Jyothi: Birth, Monumental Birthdays, Wedding Announcement, Milestone Wedding Anniversary, Graduation, Creative/professional achievements, Obituary.
Members are requested to send the information for publication by email to ramakrishnaseethala@yahoo.com, or mail to:
Dr. Ramakrishna Seethala, President, TFAS, 17 West Kincaid Drive, West Windsor, NJ 08550. Please include your name, address, phone number and email address for correspondence.

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

*************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

*************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

# "ఇంటింటి రామాయణం"

- ఇందిర మాలెంపాటి, పైక్ విల్ , కెంటకీ

సికింద్రాబాద్ స్టేషన్ లో మూడో ప్లాట్ ఫారం మీద రైలు ఆగింది. సావిత్రి చెయ్యి పట్టుకుని, కంపార్టుమెంటులోకి ఎక్కించి, మెకు ఫ్లాస్కులో కాఫీ, పళ్ళబుట్టా, మంచినీళ్ళ బాటిల్ అన్నీ ఏర్పాటు చేసి క్రిందలి దిగాడు సారథి.

"జాగ్రత్త! వెళ్ళగానే ఫోన్ చెయ్యి! సాయంత్రం అవగానే బెర్త్ మీద పక్కపరుచుకుని పడుకో! ఆరోగ్యం జాగ్రత్త!" అప్పగింతలు పెడుతూ ఉండగా ట్రయిన్ కదిలింది. ఒంటరిగా అంతదూరం ప్రయాణం చేయటం సావిత్రికి అది మొదటిసారి. కొడుకు కొత్తకాపురం చూడాలని సావిత్రికి చాలా ఆతురతగా ఉంది. పెళ్ళయిన కొద్ది రోజులకే, మంచి ఉద్యోగం వచ్చిందని కొడుకూ, అతనితో పాటుకోడలూ, బొంబాయి వెళ్ళిపోయారు. వాళ్ళు వెళ్ళి సంవత్సరం అయినా, సావిత్రికి అక్కడికి వెళ్ళే అవకాశం రాలేదు. ఈమధ్యనే కొత్తగా యిల్లు కొనుక్కుని అందులోకి మారారు సంజయ్, శాంతీ! సంజయ్‌కు, శాంతికీ కాలేజీ రోజులనుండీ పరిచయం. వాళ్ళిద్దరూ యిష్టపడి పెళ్ళి చేసుకున్నారు. పెళ్ళయిన కొద్దిరోజులకే బొంబాయి వెళ్ళిపోవటంతో, సావిత్రి శాంతితో ఎక్కువ రోజులు గడప లేక పోయింది. అందుకే కొడుకునూ కోడలిని చూడాలని చాలా ఆతురతగా ఉంది సావిత్రికి.

"అమ్మా, నిన్నూ, నాన్ననూ చూడాలని చాలా ఆతురతగాఉంది. ఇంతకు ముందంతా ఒక బెడ్‌రూమ్ ఫ్లాట్ లో ఉండే వాళ్ళం యిప్పుడు కొత్తగా కొన్న యిల్లు చాలా విశాలంగా ఉంది. నీవు వస్తే ఉండటానికి నీకొక బెడ్‌రూమ్ కూడా ఏర్పాటు చేశాం.

శాంతికి మూడోనెల ప్రగ్నన్సీ! మరో ఆరు నెలలలో నీకు మనుమణ్ణో, మనవరాలినో అందిస్తుంది. యిప్పుడు వేవిళ్ళు ఎక్కువగా ఉండటంతో, ఏపనీ చేసుకోలేకపోతోంది. ఆఫీసువర్క్, యింటి వర్క్‌తో కష్టపడుతోంది. నీవు వచ్చి ఒక నెల రోజులు మాతో ఉంటే, శాంతికి సహాయంచేసినట్లూ ఉంటుంది. బొంబాయి నీవెప్పుడూ చూడలేదు కదా! కనుక వీలుచూసుకుని ఒక నెల రోజులు ఉండేట్లురా!" ఇక సెలవు, సంజయ్

ఉత్తరం చదివిన దగ్గరనుండీ, సావిత్రికి ఎప్పుడెప్పుడు బయలుదేరుదామా అని ఆతురతగా అనిపించింది. ఇక ఒక వారంలో బయలుదేరుతాననగా రోజూ రకరకాల పిండివంటలు చేసింది. సంజయ్‌కు చాలా యిష్టం అనుకుంటూ వెన్నుండలూ, జీడిపప్పుపాకం తయారుచేసింది. కోడలి నోటికి రుచిగా ఉంటా యని చింతకాయ పచ్చడీ, ఉసిరికాయ పచ్చడి, నిమ్మకాయపచ్చడీ పెట్టింది. అన్నీ టిన్నులలో సర్ది, రెండు ట్రంక్ పెట్టెల నిండా సర్దింది. తనే పిండి కొట్టి, బెల్లమూ, కొబ్బరి ముక్కలూ వేసి చలిమిడి తయారు చేసింది.

సంజయ్ చిన్నప్పుడు తనకు నచ్చిన వంటలేమయినా చేస్తుంటే వెనక వెనకే అమ్మ కొంగుపట్టుకుని తిరిగేవాడు. అవన్నీ ఎలా చేయాలో నాక్కూడా నేర్పించమ్మా అనేవాడు. అవన్నీ గుర్తుకు వచ్చి సావిత్రి ముఖంలో చిరునవ్వు చిందింది. ఈ వారం రోజులనుండీ ఎన్ని పనులు చేసినా నడుము నొప్పి కీళ్ళ నొప్పులు ఏమీ తెలియలేదు. "కొడుకూ, కోడలిని చూడటానికి వెళ్తున్నాననే సంతోషంలో వంట్లో బాధలన్నీ తగ్గి పోయినట్లున్నాయి?" అని సారథి సావిత్రిని వారమంతా టీజ్ చేస్తూనే ఉన్నాడు.

సారథి హైదరాబాదులో పబ్లిక్ వాటర్ వర్క్స్ లో ఇంజనీరుగా పని చేస్తున్నాడు. సావిత్రి టీచరుగా పనిచేస్తోంది. సావిత్రి చాలా రోజులుగా కీళ్ళ నొప్పులతో బాధపడుతోంది. ఇద్దరికీ రిటైర్ మెంటు వయసు వచ్చింది. రిటరయ్యాక, హాయిగా కూతురు దగ్గర కొన్నాళ్ళూ, కొడుకు దగ్గర కొన్నాళ్ళూ ఉండాలని ఆశపడుతున్నారు. అమ్మాయి స్వాతి, సంజయ్ కంటే రెండేళ్ళు పెద్దది. స్వాతీ, స్వాతి భర్త ప్రశాంత్, బెంగుళూరులో ఉంటున్నారు. ప్రశంత్ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. వాళ్ళకు, ఒక బాబూ, పాప! మనవణ్ణో, మనవరాలినీ చూసి చాలా రోజు లయిందని బెంగపడిపోతుంది సావిత్రి!

బొంబాయి ట్రయిన్ స్టేషన్‌కి సంజయ్ వచ్చి తల్లిని రిసీవ్ చేసుకున్నాడు. "ప్రయాణం బాగా జరిగిందామ్మా! ఎందు కిన్ని సామానులు తెచ్చావు? తేలికగా ప్రయాణం చేస్తే బాగుంటుంది కదా!" "ఏదోరా! శాంతికి ఉపయోగిస్తాయని, కొన్ని పచ్చళ్ళూ అవీ తెచ్చాను! ఎప్పుడో సంవత్సరానికి ఒక సారి కూడా రాలేక పోతున్నాంకదా! శాంతి ఎలా ఉంది? ఆఫీసుకు వెళుతూనే ఉందా?"

ఆ! వెడుతూనేఉంది! సెలవులన్నీ కూడాపెట్టుకోవాలి కదా! డెలివరీ అయ్యాక ఒక రెండు నెలలు యింట్లోనే ఉందామనుకుంటోంది.!"

ఇల్లు చాలా బాగుంది. బొంబాయి మహానగరంలో అంత విశాలమయిన యిల్లు దొరకటం చాలా అదృష్టమే. సంజయ్, సావిత్రిగది చూపించి సామానులన్నీ అక్కడ పెట్టాడు. ప్రయాణం బడలికతో ఆరోజు సావిత్రి త్వరగా నిద్రపోయింది.

మరుసటి రోజు, సావిత్రి నిద్ర లేస్తూనే వంటగదిలో తను తెచ్చిన పచ్చళ్ళూ, వంటకాలు సర్దిపెడుతోంది. శాంతి అప్పుడే నిద్ర లేచి వస్తూ "ఎందుకవన్నీ సర్దుతున్నారు? నేను చూసి ఏది ఎక్కడ పెట్టాలో అక్కడ పెడతానులెండి! మీరు పెడితే మళ్ళీ నాకేది ఎక్కడ ఉందో ఎలా కనిపిస్తుంది?" అన్నది.

సరేనని సావిత్రి అవన్నీ అక్కడ పెట్టేసింది. "కొద్దిగా ఉప్మా చేయమంటావామ్మా? నీవు ఆఫీసుకు వెళ్ళటానికి రడీ అవ్వాలికదా!" "వద్దు!వద్దు! నేనలాంటివేమీ తినను. బ్రెడ్ టోస్టు చేసుకుంటాను మీకు కూడా చేయమంటారా?"

"సరే అలాగే చెయ్యి!"

ఉదయం ఎనిమిది గంటలకల్లా, శాంతీ, సంజయ్ ఆ ఫీసులకు వెళ్ళిపోయారు. సాయంత్రం ఐదు గంటలదాకా రారు. వాళ్ళు తిరిగి వచ్చే సమయానికి ఏదైనా టిఫిన్ చేద్దామా అనుకుని, మళ్ళీ వాళ్ళ కేం కావాలో అడిగి చెయ్యవచ్చులే అనుకుంది. రోజంతా కాలక్షేపానికి తను తెచ్చుకున్న పుస్తకాలలో రంగనాయకమ్మగారి "జానకి విముక్తి" చదవటం మొదలు పెట్టింది. ఆ పుస్తకం అప్పటికి అదినాలుగోసారి తను చదవటం. జానకి కాపురంలో ఎన్ని అవతవకలున్నా, ఎన్ని అవమానాలకు గురి అయినా, సర్దుకు పోవటానికే ప్రయత్నిస్తుంది మొదట్లో! ఆమె స్పష్టంగా మానసికంగా ధృఢమైన నిర్ణయానికి వచ్చినప్పుడే ఆమెకు విముక్తికలుగుతుంది. అన్న సత్యం కూడా ఆ టయిము కోసమే ఎదురు చూశాడు. జానకి విముక్తి, ఆమె ఆ స్థితికి ఎదిగినప్పుడే జరుగుతుంది.

సాయంత్రం వస్తూనే శాంతి వటగదిలోకి వెళ్ళి సాయంత్రం వంట ప్రయత్నం లో ఉంది. సావిత్రి "ఏం చేయాలో చెబితే నేను చేస్తానులే శాంతీ! రోజంతా పని చేసి వచ్చావు, వెళ్ళి విశ్రాంతి తీసుకో" అన్నది. "ఏవఖ్ఖర లేదు! నాకిదంతా అలవాటే మీరు వెళ్ళి మీ అబ్బాయితో కబుర్లు చెప్పుకోండి. అమ్మకోసం ఆయన కలవరిస్తున్నారు!" ఆ మాటల్లో ఎంతో విసురు ధ్వనించింది సావిత్రికి. రోజంతా పని చేసి వచ్చిందికదా, చిరాకులో ఉన్నట్లుంది అనుకుంది.

రాత్రి భోజనాలు అయ్యాక సావిత్రి తన గదిలోకి వెళ్ళబోతూ ఉంటే, డ్రాయింగు రూమ్‌లోనుండి మాటలు వినిపిస్తున్నాయి. "యిప్పుడు ఆవిడగార్ని ఎందుకు పిలిచినట్లు? నాకసలే చాలా నీరసంగా ఉంటోంది. బయట పని, ఇంట్లోపనీ, పైగా ఆవిడ చాకిరీ కూడా ఎక్కడ చెయ్యనూ?" అంటోంది శాంతి.

"అదేమిటి శాంతీ! అమ్మ నీకు సహాయం చేయటానికేగా యిక్కడకు వచ్చింది. ఆమెకు కొన్ని పనులు అప్పచెబితే, నీకూ తేలికగా ఉంటుంది, ఆమెకూ కాలక్షేపం అవుతుంది!"

"నాయింట్లో నాపనులు నేనే చేసుకుంటాను. మరొకళ్ళ ప్రమేయం నాకు యిష్టముండదు. ఇంతకీ ఆవిడ ఎన్నాళ్ళు ఉంటారిక్కడ?"

"ఒక నెలరోజులు ఉండమని నేనే అడిగాను!" "అయితే, ఈ నెలరోజులూ నేను సుజాతా వాళ్ళింటికి వెళ్ళి ఉంటాను! ఇంట్లో యింతమంది తిరుగుతూఉంటే నాకు చిరాకుగా ఉంటుంది!" "నీకేమయినా మతిపోయిందా? అమ్మ మన కోసమని యింత దూరం వస్తే, నీవు సుజాతా వాళ్ళింటికి వెళ్ళి ఉండటమేమిటి?" విసురుగా తలుపు నెట్టుకుని తన గదిలోకి వెళ్ళిపోయింది శాంతి!

సావిత్రికి ఒక్కసారి మనసు చివుక్కుమన్నది. కొడుకూ, కోడలూ కొత్తింట్లో, కొత్త కాపురంలో ఎంత ఆనందంగా ఉన్నారో చూడాలనీ, పుట్టబోయే మనమ సంతానం ముచ్చట్లు చెప్పుకోవాలనీ, ఎన్నో అందమైన ఊహలతో, మనసంతా నిండిన మమతలతో తనిక్కడికి వచ్చింది! కోడలికి, కాలు కింద పెట్టకుండా చేసిపెడదామని ఆశతో వచ్చింది! తను ఈయింట్లో ఒక భాగంగా ఉండటం శాంతికి యిష్టం లేదన్నమాట. అయినా తనివన్నీ పట్టించుకోకూడదు. చిన్న పిల్ల శాంతి ఏదో అన్నదని, తను బాధ పడటం ఏమిటి? కడుపుతో ఉన్న పిల్ల ఏదో చికాకులో ఉండి ఉంటుంది. స్వాతి అలాగే విసుక్కుంటే తను పట్టించుకుంటుందా? శాంతి ఒకటీ, స్వాతి ఒకటీ కాదుకదా! అయినా సంజయ్ ఎంత సున్నిత స్వభావం కలవాడు? వాడు పరుషంగా ఒక్క మాట కూడా మాట్లాడడు ఎప్పుడూ ఎవరినీ విమర్శించడు. చిన్నప్పటినుండీ అంతే వాడు. తను బాధ పడినట్లు కనిపిస్తే వాడు చిన్నబోతాడు. అందుకని తనివన్నీ పట్టించుకోకుండా తను చేయగలిగింది చేయాలి! అనుకున్నది. అలా ఒక నిర్ణయానికి వచ్చాక ప్రశాంతంగాం నిద్ర పట్టింది.

మరుసటి రోజు ఆదివారం. ఇద్దరికీ సెలవురోజు. యిద్దరూ యింట్లోనే ఉంటారుకదా, అని కాసిని మినపప్పునాన బోసి ఆవడలు చేస్తే యిద్దరూ తింటారు. సంజయ్‌కి పెరుగుగారె లంటే చాలా యిష్టం. కాలేజీ నుండి సెలవలకు యింటికి వచ్చి నప్పుడల్లా! "అమ్మా పెరుగు గారెలు చేస్తున్నావా?" అనిఅడిగేవాడు.

పాంట్రీలో అంతా వెదికి మినపప్పుడబ్బాతీసి పప్పు నాన బెట్టింది. పప్పు బ్లెండర్ లో వేసి గ్రైండ్ చేద్దామనే సరికి శాంతి క్రిందకు వచ్చింది. "ఏం చేస్తున్నారు? యిప్పుడివన్నీ ఎందుకు? నాకు నూనెతో చేసిన వస్తువు లేమీ యిష్టముండదు. అయినా ఏం కావాలో నేను చూసుకుంటానుకదా! ఇవాళ ఆదివారం మేమిద్దరమూ, బయటకు వెళ్ళి రెస్టారెంట్ లో భోంచేద్దామను కుంటున్నాము. మీకు అన్నం, కూరా చేసి వెళతాను" అన్నది. "పప్పు నాన బెట్టానుగదా శాంతీ, ఇంతవరకూ చేస్తాలే! సంజయ్‌కి పెరుగుగారెలంటే చాలా యిష్టం" అన్నది సావిత్రి. "ఏంపరవా లేదు, నానబెడితే పప్పేగా నష్టం. యిప్పుడు మీరు కిచెనంతా ఖరాబు చేస్తే క్లీన్ చేసుకోవటానికి నాకు గంటలు, పడుతుంది." అని విసురుగా, సావిత్రి చేతిలోని గిన్నె తీసుకుంది - అప్పటితో గారెల కార్యక్రమం ఆ గిపోయింది.

ప్రతీ ఆదివారం సాయంత్రం బీచ్‌కో, సినిమాకో వెళ్ళడం అలవాటు సంజయ్‌కూ, శాంతికీ. ఆరోజుకూడా సాయంత్రం 5:30 గంటలకల్లా రడీ అయి క్రిందకు వచ్చింది శాంతి. సంజయ్ అన్నాడు నెమ్మదిగా- "ఇవాళ సినిమాకు వద్దులే శాంతీ! అమ్మకూడా ఉందిగా టి.వి. లో ఏదైనా సినిమా వస్తుందిగా - అందరం కూచుని సరదాగా చూద్దాం." "చివరి నిముషంలో ప్రోగ్రాం మారిస్తే ఎలా? కొత్త హిందీ సినిమా చాలా బాగుం దన్నారు - మీరు రాకపోతే పోనీలే! నేను సుజాతను తీసుకు వెళతాను." అని చెప్పులు వేసుకుని బయలుదేరుతుంటే, సావిత్రి శాంతి చెయ్యి పట్టుకుని - "ఒక్కదానివే వెళ్ళ వద్దులే శాంతీ! వాడు కూడా వస్తాడులే, నాకేం ఫరవాలేదు. నాకు చదువుకోవ టానికి చాలా పుస్తకాలు ఉన్నాయి. మీరు వెళ్ళండి." అన్నది.

"ఏం వద్దులెండి! ఆయనకు నాతో రావటం యిష్టం లేనప్పుడు బలవంతం ఎందుకు? నేను వెళ్ళగలను. మీ యిద్దరూ కూర్చుని టి.వి. చూడండి." అంటూ విసురుగా, బాగ్ తీసుకుని వెళ్ళిపోయింది.

రాత్రి ౧౧ గంటలయింది. శాంతి యింకా వచ్చినట్లు లేదు. సావిత్రికి కొంచెం ఆందోళనగా ఉంది. యింత పెద్దమహా మహాపట్నంలో ఒంటరిగా యింత రాత్రివేళ గర్భిణీ స్త్రీ బయట తిరగటం అంత మంచిదికాదు. మెట్లెక్కి సంజయ్ పడుకున్న గదికి వెళ్ళి "బాబూ శాంతి యింకా రాలేదా?" అని అడిగింది. సంజయ్ "వస్తుందిలేమ్మా! తనకిదేమీ కొత్తకాదు. నువ్వు వెళ్ళి పడుకో!" అన్నాడు. నెమ్మదిగా క్రిందికి వచ్చి తన గదిలో పడుకుంది కాని నిద్ర పట్టటం లేదు.

ఆలోచనలు ఎంతో వెనక్కి, చాలా సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోయాయి. అది తను కొత్తగా కాపురానికి వచ్చిన రోజులు. ఏమిటో అసలు అప్పుడు తనకు నోట్లోంచి మాటే వచ్చేది కాదు. అత్తగారింట్లో, ఉమ్మడి కుటుంబం, బావలూ, మరుదులూ, ఆడ బడుచులూ అందరూ కలిసి ఉండేవారు- ఎందుకో అప్పుడు కొత్తలో సారథి అంటే భయంగా ఉండేది. కొత్త కాపురం లో ఏమంటే తప్పయిపోతుందో అని భయం. సారథి వాళ్ళింట్లో అందరూ ప్రేమగానే ఉండేవాళ్ళు. కాని తనకే ఏదో బెరుకు. మనసులో మాట మనసులోనే మిగిలిపోయేది. ధైర్యంగా తన అభిప్రాయం చెప్పగలిగే అవకాశం ఉండేది కాదు. ఇరవై రెండేళ్ళు, ఒక యింట్లో పెరిగి, కొన్ని పద్దతులకు అలవాటుపడి, కొత్త యింట్లో కాలు పెట్టగానే, గడియారం వెనక్కి తిప్పినట్లు, ఆపద్ధతులూ, అలవాట్లూ మారిపోతాయను కోవటం సహజం కాదనే విషయం సారథికి తెలియదు. తనఆలోచనే సక్రమమయిన ఆలోచన అనీ, తన పద్ధతులే సరయినవనీ సారథి నమ్మకం.

అతని వ్యక్తిత్వంలోని దృఢత్వమో, తన వ్యక్తిత్వంలోని మృదుత్వమో, తెలియదు - ఏదైనా మనసులో మాట చెప్పాలంటేనే సంకోచంగా ఉండేది. మనసులో పదిసార్లు రిహార్సల్సు వేసుకుని కాని, ఏ విషయమూ అడిగేది కాదు. సారథి తనకు తెలియని వాడేమీ కాదు. అన్నయ్య దగ్గరకు వస్తూపోతూ ఉండేవాడు. ఇద్దరూ యిష్టపడి చేసుకున్న పెళ్ళి! తన యింట్లో అమ్మా, నాన్నా, అన్నయ్యల దగ్గర గారాబంగా పెరిగిన తను, అత్తింట్లో అడుగు పెట్టగానే, అవన్నీ మరిచిపోయి కొత్త పద్ధతులకు అలవాటు పడాలంటే టయిము పడుతుంది అనేఆలోచన సారథికి ఉండేది కాదు. జీవన క్రమం, మాథమాటిక్ కాలికులేషనులాగా ఉండదని, మానసిక స్పందన లాజిక్ ప్రకారం ఏర్పడదని అతనికి తెలియ చెప్పటం తనకు సాధ్యం కాని పని.

ఎమ్.ఎ. లిటరేచరు ఫస్ట్ క్లాసులో పాసయి, టీచరు ట్రయినింగ్ అయిపోయి, ఉద్యోగం చేస్తున్న తను ఆరోజుల్లో అంత పిరికిగా, బెరుకుగా ఎందుకు ఉండేదో తనకే అర్థం కాని విషయం. తను అమ్మా, నాన్నలను చూడటానికి వెళ్ళాలన్నా, లేక ఎవరయినా బంధువులను ఆహ్వానించాలన్నా భయంగా బెరుకుగా ఉండేది.

"పెదవి దాటితే పృథ్వి దాటుతుంది" అనే సామెత ఎప్పుడూ తన మనసులో మెదిలేది. ఏవిషయాన్నీ గట్టిగా వ్యతిరేకించటం కానీ, విమర్శించటం కాని తను చేసేది కాదు. సారథి తత్వం దానికి పూర్తిగా వ్యతిరేకం. ఏదైనా ఖచ్చితంగా కుండ బద్దలు కొట్టినట్లు చెప్పటం అతనికి అలవాటు. ఏదైనా సమస్య డిస్కస్ చేయవలసి వచ్చినపుడు, తన అభిప్రాయం ఖచ్చితంగా చెప్పి, అది ఎందుకు మంచిదో లెక్చర్ యిచ్చేసి ఇంక ఆ విషయం డిసైడ్ అయిపోయినట్లు, నిర్ధారించేవాడు కాని తన ఆలోచనలు అప్పుడే మొదలయ్యేవి. ఇలా కాచ్ అప్ గేమ్ లో తనెప్పుడు వెనకే ఉండిపోయేది.

కాని సారథి ప్రేమ తెలిసినవాడు. నిజాయితీకి కొలమానం ఉంటే అతని స్కోరు ౧౧౦ శాతం. అందుకే అప్పుడప్పుడు చిరుజల్లులు కురిసినా, వాళ్ళ కాపురంలో పెను తుఫాను ఎప్పుడూ రాలేదు. కాలం గడిచిన కొలదీ యిద్దరిలో మార్పు వచ్చింది. సారథి కొంచెం వేగం తగ్గించాడు, తను కొంచెం వేగం పెంచింది.

తనిం కా నయం! తన క్లాస్ మేట్సు కొంతమంది జీవితాలు చూస్తే "ఎందుకిలా ఉండాలి" అనిపిస్తుంది. విజయ తనతో పాటు ఎం.ఎ. పూర్తి చేసింది. టీచరు ట్రయినింగయి, జాబ్‌లో చేరాక దానికి పెళ్ళయింది. పెళ్ళయిన కొద్దిరోజులకే అది ఉద్యోగం మానేసింది. కారణం ఏమిటో! "వాళ్ళాయనకు అది ఉద్యోగం చేయటం యిష్టంలేదట. అతనికి కొంచెం జెలసీ ఎక్కువట. "నీవు తెచ్చే ఆకాసిన్ని డబ్బులూ లేకపోతే మనకేం గడవక పోదు! నీవు యింట్లోనే ఉండి పనులు చూసుకో!" అన్నాడట. ఉద్యోగం ఎంత చిన్నదయినా, బయటకు వెళ్ళి రోజూ ఒక క్రమంలో పని చేయటం మనిషికి ఎంతో ఆరోగ్యం. కూపస్థ మండూకంలా యింట్లోనే ఉండటం కంటే, బయటి ప్రపంచంతో ఇంటరాక్ట్ అవుతూ ఉద్యోగం చేసుకుంటుంటే, స్త్రీకి, ఆత్మధైర్యం, ఆత్మవిశ్వాసం కలుగుతాయి. - ఆమె మమనుగడకూ, ఆమెవ్యక్తిత్వానికీ, తద్వారా, కుటుంబ ఆరోగ్యానికీ అది చాలా ముఖ్యం. ఎంతచెప్పటానికి ప్రయత్నించినా విజయ భర్తకు వ్యతిరేకించనూ లేకపోయింది, ఆమె పరిస్థితిలో ఏ విధమయిన మార్పూ లేదు.

అలాగే 'రాధిక' తన క్లాసులో ఫస్ట్ రాంక్ లో ఉండేది. యూనివర్సిటీలో సెకండు రాంక్ లో వచ్చింది. ఎమ్.ఎ. అయిపోతూనే, వాళ్ళ అమ్మా నాన్నా దానికి పెళ్ళి చేసేశారు - అదీ, వాళ్ళ బావతో! వాళ్ళ బావా వాళ్ళకు చాలా ఆస్తులూ, బిజినెస్‌లూ ఉండేవి - చాలా ధనవంతులు. రాధికకు ఉద్యోగం చేసే అవసరం లేకపోవటమేకాదు, కాలక్షేపానికి చేస్తానన్నా వాళ్ళ అత్తగారూ వాళ్ళు చెయ్యనివ్వరు! దానికి పెళ్ళయినతరవాత ఒకసారి చూడటానికి వెళితే 'రాధిక'లో చాలా మార్పు కనిపించింది. కాలేజీ రోజుల్లో ఉండే ఉత్సాహం, సంతోషం ఎక్కడా కనిపించలా! జీవకళ లేకుండా, ఏలోకంలోనో ఉన్నట్లుగా ఉంది.

ఇవన్నీ తలుచుకుంటే ఈ వివాహ వ్యవస్థ మీదే అనుమానం కలుగుతోంది. ఈదేశంలో పెళ్ళిళ్ళు అంటే, ఒక స్త్రీ, ఒక పురుషుడూ యిష్టపడి కలిసి జీవనయాత్ర ప్రారంభించటమే కాదు, వారిద్దరి కుటుంబాలూ, వారి విభిన్న అభిప్రాయాలతో విభిన్న ఆచారాలతో కలిసి ఒకటవటం. కానీ కొన్ని కుటుంబాలను చూస్తూ ఉంటే అది ఎంత కష్టమో అర్థ మవుతూ ఉంటుంది.

మీఅమ్మాయిలా అంటుందేమిటి? మాకలాంటి చారం ఏమీలేదని చెప్పు!" అని అత్తగారి తరుపువాళ్ళు కోడలిని సాధించటం!

"ఏమిటి? మీ అత్తగారూ వాళ్ళు యిలా చేస్తారు. మొన్న మీ బాబాయీ, పిన్ని వస్తే వరండాలోనే కూర్చోబెట్టి పంపి చేశారట. లోపలకన్నా పిలవలేదట." అని పుట్టింటి వారు విమర్శించటం.

ఆ గొడవలూ, ఆ పెట్టుపోతలూ, ఆ విమర్శల మధ్యలో కొత్తగా కాపురానికి వెళ్ళిన ఆఅమ్మాయి మనసు అడకత్తెరలో వక్కలా నలిగిపోవలచిందే! ఇవన్నీ తట్టుకుని ఎలాగో అలా నిలబడగలిగినా, భర్తతో మనసు విప్పి మాట్లాడుకునే అవకాశమే ఉండదు. ఇలా గడిచిపోతాయి కొత్తకాపురాలు.

కాలం గడిచిన కొలదీ, ఏదో కొంత గడుసుదనం నేరు నేర్చుకుని నిలబడగలుగుతుంది కొత్తకోడలు. ఇది యిండియా లోనే కాదంట! అమెరికాలో సెటిలయిన, మన భారతీయులు, కొంతమంది ఇంకా అరేంజిడ్ మారేజెస్ చేస్తూనే ఉన్నారు. అలాంటి సందర్భాలలో అటువైపు, యిటువైపు ఫామిలీలు క్లాష్ అయి గొడవలు జరుగుతూ ఉంటాయని తను విన్నది. గొడవలకు తట్టుకోలేక, కొత్తగా పెళ్ళయిన జంటలు విడిపోతున్నారని కూడా తెలిసింది.

ఇప్పుడు మళ్ళీ సజయ్‌నూ శాంతిని చూస్తూ ఉంటే పాత్రల మార్పిడితో కథ మొదలవుతుందా అనిపిస్తోంది. సంజయ్ చాలా నెమ్మదిగా ప్రతీ విషయం ఆలోచించి మాట్లాడుతాడు. శాంతికి వేగం ఎక్కువ! సంజయ్ ఎవరి గురించీ పరుషంగా మాట్లాడటం తను వినలేదు. శాంతికి ముక్కుమీద కోపం!

రంగనాయకమ్మగారు "జానకి విముక్తి" తో పాటు "సంజయ్ విముక్తి" కూడా రాయాలేమో! కాదు! కాదు! కాలం గడిచిన కొలదీ వాళ్ళే సర్దుకుంటారు!! ఇద్దరి మధ్యా ప్రేమ భావం ఉంటే, మిగతా చిన్నచిన్న విషయాలు అవే సమసి పోతాయి. ఇది ప్రతీ యింట్లో జరిగే రామాయణమే కదా! తను అంతగా పట్టించుకుని దిగులు పడ కూడదు! ఇలా ఒక నిర్ణయానికి వచ్చాక, నెమ్మదిగా నిద్రలోకి జారిపోయింది సావిత్రి!!

ఉదయం లేస్తూనే, ఏమీ జరగనట్లుగా శాంతి తన పని తను చేసుకుని ఆఫీసుకు వెళ్ళిపోయింది. పుస్తకాలు చదువు కోవటం తప్ప రోజంతా ఎలా గడపాలో సావిత్రికి తెలియటంలేదు. ఏ పని చేయాలన్నా శాంతికి యిష్టం ఉండదని భయంగా ఉంది.

మొదట్లో స్వాతికి పెళ్ళయిన కొత్తలో స్వాతి భర్త ప్రశాంత్ కూడా చాలా రిజర్వ్‌డ్‌గా ఉండే వాడు. బంధువులెవ్వరూ వాళ్ళింట్లో ఎక్కువ రోజులు ఉండటం ప్రశాంత్‌కు యిష్టముండేది కాదు. స్వాతికి మొదటి బిడ్డ పుట్టినప్పుడు తను ఒక నెలరోజులు బెంగుళూరులో ఉండాల్సి వచ్చింది. ఆనెలరోజులూ బెరుకు బెరుకుగానే గడిచింది- ఇప్పుడు ప్రశాంత్ చాలా మారాడు. పిల్లలకు ఏమాత్రం అనారోగ్యంగా ఉన్నా తనే స్వయంగా పిలిచి రమ్మని అడుగుతున్నాడు - అలాగే కాలం గడిచిన కొలదీ శాంతిలో కూడా మార్పు వస్తుంది అనుకున్నది.

ఆమరుసటి ఆదివారం ఉదయం లేస్తూనే సంజయ్ "అమ్మా! ఎలిఫెంటా కేవ్స్ చూడటానికి వెళదాము యివాళ" అన్నాడు. "అక్కడంతా నడవాలి నేను రాను." అన్నది శాంతి. సావిత్రి సంజయ్ ఉదయమే బయలు దేరి కేవ్స్ చూడటానికి వెళ్ళారు. కొంత దూరం నడవాలి. ఆరోజంతా సరదాగా గడిచింది సావిత్రికి. తిరిగి వచ్చేప్పుడు సావిత్రి సంజయ్‌తో "శాంతి కొంచెం మూడీగా ఉంటున్నది కదా! ప్రగ్నన్సీలో కొంతమందికి అలాగే ఉంటుంది! డెలివరీ అయ్యాక అన్నీ సర్దుకుంటాయిలే!" అన్నది.

అవునమ్మా! శాంతి ఒక్కోసారి చాలా చిరాకుగా ఉంటుంది అప్పుడు తనతో మాట్లాడటమే కష్టం! అందుకే అలాంటి మూడ్ లో ఉన్నప్పుడు నేనే మీ మాట్లాడను!" అన్నాడు సావిత్రికూడా "అదే మంచిది" అన్నది.

ఒకరోజు సావిత్రి "నీ డెలివరీ టయిము ఎప్పుడని చెప్పారు శాంతీ? ఆటయిముకు నేను ఒక నెలరోజులు సెలవు పెట్టి వస్తాను!" అన్నది.

" అఖ్ఖరలేదు లెండి. మీరంత దూరంనుండి రావటం ఎందుకు? అమ్మా, నాన్నా వచ్చి ఒక నెల ఉంటామన్నారు." అదీ నిజమే! డెలివరీ టయిములో తల్లి దగ్గర ఉండాలనుకోవటం సహజం కదా అనుకున్నది సావిత్రి.

వచ్చి రెండు వారాలవుతున్నా తనేమీ శాంతికి సహాయం చెయ్యలేక పోతున్నానని బాధగా ఉంది సావిత్రికి. ఒక రోజు చీరలు కొన్ని బకెట్లో తడిపి పెట్టి స్నానానికి వెళ్ళింది శాంతి. ఆ చీరలు కొంచెం ఉతికి పెడదామని బయటకు తీసి సోప్ పెడుతోంది సావిత్రి! ఇంతలో స్నానం చేసి బయటకు వచ్చి, శాంతి "ఎన్నిసార్లు చెప్పాలి మీకు? నావస్తువులేవీ కదిలించ వద్దని! అంత సర్ఫ్ పెడితే ఆచీరలు, ఎందుకూ పనికి రాకుండా పోతాయి! అసలు ఒకసారి చెబితే అర్థం చేసుకో గలగాలి!" అంటూ సావిత్రి చేతిలోంచి బకెట్ లాక్కుంది.

కళ్ళలో నీళ్ళు తిరిగినంత పనయింది సావిత్రికి తనకు - మాత్రం బట్టల జాగ్రత్త తెలియదా? ఆమాత్రానికే అంత విసురు ఎందుకు? ఇక్కడ ఉండి తను అనవసరమయిన రభస క్రియేట్ చెయ్యటం తప్ప ఎవరికీ ఏమీ ఉపయోగం లేదు! త్వరగా యింటికి వెళ్ళిపోవటం మంచిది. ట్రయిన్ బుక్ చేయమని సంజయ్‌కు చెప్పాలి!

అనుకున్నదానికంటే రెండువారాలు ముందుగానే వచ్చిన సావిత్రిని చూసి "నెల ఉంటానని వెళ్ళి ఇంత త్వరగా వచ్చేశావేం? కొడుకు దగ్గరనుండి అంత త్వరలో బయట పడతావనుకోలేదు" అన్నాడు సారథి.

"మీకు వంటా అదీ యిబ్బంది అయిపోతుంది కదా! మళ్ళీ ఎలాగూ డెలివరీ అయ్యాక వెళ్ళాలికదా! అదికాక వాళ్ళిద్దరూ ఆఫీసులకు వెళ్ళిపోతే నాకు రోజంతా ఏమీ తోచటంలేదు. అందుకనే వచ్చేశాను" అన్నది.

సారథితో బొంబాయిలో జరిగిన విషయాలేమీ చెప్పలేదు సావిత్రి! ఆరకమయిన చేదునిజాలు పెదవి చాటున ఉండటమే మంచిది! "పెదవి దాటితే పృథ్వి దాటుతుంది" అనే సామెతను మరోకసారి గుర్తు చేసుకుని అక్కడి విషయాలు, అక్కడే మరుగు పరిచేసింది సావిత్రి!!

## వంటా-వార్పూ-2

(సోయ్ ఫ్లవర్ తో తెలుగు వంటలు )

- పరిణం లక్ష్మీ రావు, Nanuet, NY

మొన్న నీమధ్య మన తెలుగుజ్యోతిలో సోయ్ వంటలు చూసి, ఒకావిడ ఎందుకండీ, ఇండియాషాపుల్లో ఇవన్నీ రెడిమేడ్ పాకెట్స్ లో దొరుకుతున్నాయి కదా అంది! నిజానికి, ఇంకా ఈ 'సోయ్' తెలుగు వంటలు ఎక్స్‌పెరిమెంటల్ స్టేజిలోనే వున్నాయి.

సోయ్ ఫ్లవర్ తో సమోసాలు: (8-10 మామూలు సైజ్) మూడు పావుల కప్పు సోయ్ ఫ్లవర్, ఒక పావు కప్పు ఆల్ పర్పస్ ఫ్లవర్, ఒక పించ్ (అర పావు) ఉప్పు, మూడు టేబిల్ స్పూనుల గట్టి క్రిస్కో, రెండు పెద్ద బంగాళా దుంపలు, ఒక పెద్ద వుల్లిపాయ, పావు కప్పు ఫ్రోజన్ పీస్, ఒక గ్రీన్ చిల్లి, పావు టీస్పూన్ చిల్లిపవుడర్, ఒక చిన్న ముక్క అల్లం, ఒక పించ్ గరం మసాలా మరియు చాప్డు కొత్తిమీరి. ముందు బంగాళాదుంపలని మెత్తగావుడికించి, నీరు వడపోసి వేరుగా వుంచుకోండి. తరువాత ఒక అర వుల్లిపాయ, గ్రీన్ చిల్లితో కలిపి బ్లెండ్ చెయ్యండి. ఈబ్లెండెడ్ మిక్స్‌ని, మిగిలిన అర వుల్లిపాయని చాప్ చేసి, రెండూ కలిపి రెండు టేబుల్ స్పూనుల ఆయిల్‌లో ఫ్రై చెయ్యండి. (ఇంకా కొద్దిగా నూనె కావలిసి వస్తే వెయ్యండి) వుల్లిపాయ ముక్కలు సగం బ్రౌన్ అవగానే, గ్రీన్ పీస్ వేసి కలుపుతూ వేగించండి. వుల్లిపాయలు 'ఫ్రై' అవడం పూర్తి కాగానే కలుపుతూ ముందు బ్లెండ్ చేసిన బంగాళాదుంపల ముద్దని, వుప్పు, చిల్లి పవుడర్, గరం మసాలా, చాప్డ్ కొత్తిమీరి వేసి బాగా కలిపి కర్రిలా చేసి చల్లపెట్టండి. పై రెండు ఫ్లవర్స్, ఒక పించ్ ఉప్పు, క్రిస్కో అన్నీ ఫుడ్ ప్రాసెసర్‌లోనో, చేత్తోనో మిక్స్ చేసికొద్ది కొద్దిగా నీళ్ళుపోస్తూ ఒక 'డవ్' తయారుచేసి, ఒక గంటసేపు వుంచండి. ఈ 'డవ్'ని చిన్న చిన్న వుండలు చేసి, పూరీల్లాగ వత్తి, రెండు భాగాలు (హాఫ్-సర్కిల్) చేసి, ఒక్కొక్కభాగాన్ని ట్రయాంగిల్ షేప్‌లో ఫోల్డ్ చేసి, కర్రీలాచేసిన ముద్దని అందులో పెట్టి, కొద్దిగా తడి చేసుకున్న వేళ్ళతో పైన మూసెయ్యండి. అలాగనే మిగతా 'డవ్ 'తో 7-8 చెయ్యండి ఇలా చేసిన 'తడి సమోసాలను ' వెంటనే 'డీప్' ఆయిల్‌లో గోల్డెన్‌బ్రౌన్ కలర్ వచ్చేదాక 'ఫ్రై' చెయ్యవచ్చు. లేదా ఫ్రీజరులో వుంచుకుని, కావలసి వచ్చినప్పుడు, ముందు 'థా'చేసి 'ఫ్రై' చేసుకోవచ్చు. ఈ సమోసాలు మామూలు వాటి కన్నా లైట్ కలర్, రుచికరంగా వున్నాయి. చెపితేకాని తేడా తెలియదు. చింతపండు చెట్నీ (యు.పి.), కేచెప్ తోకాని లేదా, ఈ క్రింది చెట్నీతో కాని తింటే మరి అంత రుచిగా వుంటుంది.

బెల్ పెప్పర్ చెట్నీ: 3 రెడ్ బెల్ పెప్పర్స్, 4-5 గ్రీన్ లాంగ్ హాట్ పెప్పర్స్, తగ్గ చింతపండు (లేదా పేస్ట్), ఉప్పు, కొత్తిమీరి, అర స్పూన్ పంచదార. ముందు, రెండు టీస్పూన్‌ల నూనెలో, చిన్న ముక్కలుగా తరిగిన 'పెప్పర్స్'ని వేగించండి. తరువాత, దీన్ని మిగతా పైన చెప్పిన 'కాండిమెంట్స్'తో కలిపి బ్లెండ్ చేస్తే ఓ కప్పు పచ్చడవుతుంది. సమోసాల్లోకి, వడలకి మరేదయినా'స్నాక్ 'ల్లోకి చాలా బాగుంటుంది.

సోయా ఫ్లవర్ పూరీలు: మూడు పావు కప్పు సోయా ఫ్లవర్, ఒక పావు కప్పు 'ఆల్ పర్పస్ ఫ్లవర్', ఫ్రై చేసే నూనె, ఒక అర పావు వుప్పు, ఒక టీ స్పూన్ 'క్రిస్కో'. అన్ని ఫ్లవర్స్, క్రిస్కో, ఉప్పు తగినంత నీటితో 'పూరీ డవ్'లా కలిపి , 6-8 వుండలు చేసి, పూరీల మాదిరి వత్తి, నూనెలో 'డీప్ ఫ్రై' చెయ్యండి. చూడ్డానికి కలర్‌లో, బాగా రుచిగా గూడావస్తాయి. మామూలు పూరీల కూరలు, బంగాలదుంప (వుల్లిపాయ, కాలీఫ్లవర్) లేదా చోలే/దాల్ తో తినవచ్చు.

## సేతుతీర్థవాసా - శ్రీవేంకటేశా

-- మార్తి రామకృష్ణ శాస్త్రి

శ్లో: సేతుతీర్థస్థితం దేవం శ్రితకల్ప మహీరుహం  
శ్రీ, భూదేవ్యాది సంయుక్తం వేంకటేశమహంభజే

ప: సేతుతీర్థవాసా శ్రీవేంకటేశా  
కరుణించు మా అయ్య శ్రీ శ్రీనివాసా

చ: బ్రిడ్జివాటరులోన వేంచేసియున్నట్టి  
వేంకటేశ్వరుని లీల కన్నులారా చూడ  
భక్తులందరు చేరి తన్మయత్వముతోడ  
దర్శించి, సేవించి తరియింతురో స్వామి  
:సేతుతీర్థ:

చ: బ్రహ్మోత్సవాలలో బ్రహ్మానందముపొంది  
పూలంగిసేవలో పులకింతలుపొంది  
శ్రీదేవి భూదేవి పరివారముతో గూడి  
ఊరేగి, సాగి ఉద్ధరింపగ మమ్ము  
:సేతుతీర్థ:

(బ్రిడ్జివాటర్ శ్రీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల స్ఫూర్తితో)

కీ.శే. శ్రీమతి ఇందిర గారి 'ఇందిర కవితలు' (సంకలనం: కె. రామలక్ష్మి) విశాలాంధ్ర పబ్లిషర్స్, 2005): ఈ పుస్తకం చదవగానే, శ్రీమతి కళాప్రపూర్ణ ప్రఖ్యాత జానపదగాయిణి అవసరాల - అనసూయగారు శ్రీకృష్ణశాస్త్రిగారి లలిత సంగీతానికి (భావ, జాతీయ గీతాలు) పునాది ఎలావేశారో, అలానే ఈమె కవితలు సామాన్య జనానికికూడా అర్థమయ్యే కొత్తపంథాలో వ్రాసినట్లున్నాయి. ఇందులో ఈమె కవితావిజ్ఞత, చతురత, సమాజం పట్ల, ముఖ్యంగాస్త్రీల సౌభాగ్యంగురించి, ఈమె పడిన తపన చాలా బాగా వ్యక్తం అవుతాయి (ఆడవాళ్ళం మేము-, తె.జ్యో. సెప్టెంబర్ 20, 1987). ఈమె 1983లో రామలక్ష్మి గారి, తర్వాత 2000 లో సుబ్బమ్మగారి వుపన్యాసాలు 'స్త్రీల హక్కు ల'గురించి మాకమ్యూనిటీలో ఏర్పాటు చేసినప్పుడే ఈమె ఆ-శయాలునాకు అర్థమయ్యాయి. అప్పటినుంచి మామధ్య ఓ విధ మైన అవినాభావ సంబంధమేర్పడింది. ఇందిర కవితలు పుస్తకం లోని మిసలెనీ కవితలు మన జీవిత ప్రతిబింబాలు, మచ్చు తునకలు. ఎన్నిసార్లు చదివినా చదువాలనిపిస్తుంది. ఈమె ఇంత గొప్పరచయిత్రి ఇనాళ్ళూ మన మధ్యనే 'హరిమధ్య'గా అజ్ఞాతంగావుందని వూహించలేకపోయాం. ఈమె కవితలు అందరూ చదివి ఆనందిస్తారని, వాటి గురించిఆలోచిస్తారని ఆశిస్తున్నాను.

-- పి. ఎస్. రావు, రాక్ లండ్, న్యూయార్క్.

**Pediatric and Adolescent Care Associates**

## Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

On site lactation nurse consultant services offered by

**Patricia Ellis, RN, MA, IBCLC**

Bridgewater Office Complex
676 Route 202-206 North, Building 2, Bridgewater, New Jersey
(Located 1.5 miles south of Sri Venkateswara (Balaji) Temple)

Call for daytime, evening, or weekend appointments (908) 927-1155

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation, Most insurance plans accepted

**Attending Pediatrician at:**
Robert Wood Johnson University Hospital – New Brunswick, NJ
St. Peter's Medical Center – New Brunswick, NJ
JFK Medical Center – Edison, NJ
Somerset Medical Center – Somerville, NJ
Muhlenberg Regional Medical Center – Plainfield, NJ

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**


Best Fares

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**
Call for emergency travel needs/passport service

# Bayshore Ophthalmology, LLC



**SUREKHA COLLUR, MD, FRCS**

Board Certified Ophthalmologist
Fellowship Trained in Glaucoma

*Introducing Our New Associate*
***CHRISTOPHER LUTZ, OD***
*Therapeutic Optometrist*

CATARACT • LASIK/PRK • GLAUCOMA • EYELIDS
CONTACT LENSES • OPTICAL

## Special LASIK Offer!!!

Payment Plans for Lasik Available
Evening Hours and Saturdays Available

www.bayshoreophthalmology.com

721 North Beers St. • Holmdel
(732) 264-6464

620 Shrewsbury Ave. • Tinton Falls
(732) 842-2288

# పెళ్ళిచూపుల ప్రహసనము

- 'Sailakshmi', Hamilton, OH

నలభై ఏళ్ళమాట నవ్వుపుట్టిస్తోంది. పెళ్ళిచూపులంటేనే పరమ భయం బి.ఏ పాసైనా. ఆ ఊరు ఈ ఊరు తిరిగి చివరికి హైదరాబాదు నగరం చేరాము మేము. ఇటు ఆముదాలవలస నుండి అటు ఆగ్రా దాకా, అమెరికా నుండి ఆస్ట్రేలియా దాకా పెళ్ళికొడుకులను వెతికారు నాన్నగారు.

మొట్టమొదటి పెళ్ళికొడుకు ఆస్ట్రేలియా వాడైన దానికి 'ఆదిలోనే హంస పాదు' పడింది. హవాయి చెప్పులతో హవాయిజహాజ్ ఎక్కే ఛాన్స్ పోయింది. ఎత్తుమడమల హవాయి చెప్పులు అప్పుడు హిందీసినిమాలలో ఫాషను.

తరువాత కొన్నాళ్ళకి ఎయిర్ ఫోర్స్ పైలట్ ఆఫీసర్. 'పైచూపేనా, క్రిందచూపుంటుందా', పైగా విమానంలో బాత్రూములుంటాయా? అని మామయ్యలు ఏడిపించటము. వారికి ఎవరో 'ఎయిర్ హ్టోస్టెస్' లాటి పెళ్ళికూతుళ్ళు (మా చెల్లెలు తో సహా) ఉన్నారంటే, కాకి తో అమ్మమ్మకి కబురంపారు. ఆఘమేఘాలమీద అమ్మమ్మ, తాతయ్యగారు తొలికూతకు హైదరాబాదు వచ్చారు.

అపరాహ్ణం వేళ అర్ధాంతరంగా నాకు పెళ్ళిచూపులు. గుండెల్లో గుబులు. చెవిలో జోరు అమ్మమ్మ మాటలు. అమ్మమ్మ, అమ్మ హైరాన పడి టిఫిన్లు చేశారు. విమానంలో ఎక్కేవాళ్ళకి గొప్పగా ఉండాలని. మామయ్యలు ఆ రోజు కాలేజి ఎగ్గొట్టి అనవసరవసరమైన పనుల కోసము ఇంట్లో ఉండాలి. తాతయ్యగారి ఆజ్ఞ. అమ్మమ్మ ఆవిడ జరీ అంచు పట్టు చీరలన్నీ పట్టుకొచ్చింది. 'వాళ్ళు సాంప్రదాయం కలవాళ్ళన్న మాటల జోరుకి అర్థం' ఇప్పుడు తెలిసి వచ్చింది. నాదేమో 'ఫెమీనా'స్టైలు. పక్క పాపిడి, చెవులు కప్పేటట్లు కిందకు జుట్టు దువ్వడము, పొట్టి చేతుల జాకెట్టు, గంజి పెట్టిన పెళపెళలాడే వాయిలు చీరలు లేకపోతే నైలాను చీరెలు, ఎడంకాలి మీదకు వచ్చేటట్లుగా చీర కుచ్చెళ్ళు పెట్టి, అవి తన్నుకుంటూ నడవడం, పొట్టి పమిట వీపుమీద కుచ్చులాగా ఉండేది. వెనుక గుండీల జాకెట్టు నడుంపైకి ఉండేది. నడుం ఎంత కనిపిస్తే అంత గొప్ప. వెనకాల జడ నడుం దాకా ఉండాలి కానీ అప్పుడే కాకినాడ నుండి వచ్చాం కనుక చివర రింగులున్న బారైన సవరం లూజు జడ. చెవులకు పెద్ద రింగులు, ఒక చేతికి ఒకే ఒక వెడల్పు గాజు, ఇంకొక చేతికి రిస్ట్ వాచీ ఉన్నా మేము పెట్టుకోము, గుండెల మీదకు పడే లాకెట్టు గొలుసు కాళ్ళకి వెండి మువ్వల పట్టాలు, కళ్ళకి సాగిన కాటుక మీన రేఖలు, పెద్ద బొట్టు. అమ్మ చూడకుండా ఎర్ర తిలకంలో నీళ్ళు కలిపి పెదవులకు పూసేవాళ్ళం. (అమ్మో! ఆవిడకు తెలీదా? చూసిచూడనట్లు ఊరుకొనేది.) వావాయి చెప్పులు, చేతిలో ఓ డెటెక్టివ్ నవల ఆభరణం. (కలలు. హిందీ సినిమా కలలు. విమానం కలలు.) ఇవన్నీ కొట్టి పారేసి మధ్య పాపిడి, గట్టి జడ, కళ్ళకు వత్తుగా కాటుక, కుంకం బొట్టు, రవ్వల దిద్దులు, మెళ్ళో రాళ్ళ నెక్లెసు, ఆవిడ చీరెలు రెండు కట్టించి నప్పలేదని (ఆవిడకి టేస్ట్ ఉంది మరీ) మా అమ్మ ముదురాకు పట్టు చీర కట్టించి ఇన్నిగాజులు తొడిగింది.( నా చేతులు పుల్లలు.) జాకెట్టు మాచింగ్ లేదన్నానని మా అమ్మ జాకెట్టుకు అటూ, ఇటూ నాలుగు ఇంచీలు కూర్పు వేసి తొడగపెట్టారు. జడలో పూలు లేవని వైలెటు డిసెంబరు పూలు. ఎదురు మాట్లాడితే 'అమ్మ కళ్ళెర్ర జెయ్యటము, అమ్మమ్మ 'మా అమ్మవి గదూ' అని బతిమాలటము. అద్దం లో చూసుకున్న నాకు ఆనందం ఆమడ దూరం పారిపోయి మొఖం మాడిపోయింది. మామయ్యల ముసిముసి నవ్వులు. తాతయ్యగారు ఎర్రగా, బుర్రగా ఉండే చెల్లెల్ని వంటింట్లో కాఫీ కలపమని పురమాయించటము, దాచేయటము నన్ను మూతి ముడుచుకునేటట్లు చేసింది.

వాళ్ళు వచ్చారు. నాన్నగారు లెక్చరరు కదా! వాళ్ళతో ఇంగ్లీషులో మాట్లాడాలో తెలుగులో మాట్లాడాలో తెలియక ఖంగారు పడిపోయారు. నాతో 'ఉలిపిరి కాయితం.! కొబ్బరి బోండాంలా ఉన్నాడే. ఆ నీళ్ళలో నీ అందం చూసుకోవచ్చు' అని ఓ మామయ్య ఉవాచ. 'తెల్లని బట్టల్లో మెరిసి పోతున్నాడే. దీన్నేం చేసుకుంటాడే' అని అమ్మమ్మ నిలువునా నీరుకారిపోయింది. నాకు గజగజా వణుకు. ఆ రోజు మబ్బుగా ఉన్నందువలన ఇల్లంతా చీకటి అయిపోయింది. అందుకని నన్ను గుమ్మంలో కుర్చి వేసి కూర్చోపెట్టారు. అంటే నా వెనుక చక్కగా వెలుతురు గా ఉంది. నన్ను చూడగానే ఆ అబ్బాయి ఉలిక్కిపడినంత పనిచేశాడుట. వాళ్ళమ్మ వంక గుర్రుగా చూశాడు. అసలే మా వాళ్ళల్లో నలుపు. పైగా వెనుక వెలుతురు. మీ కర్థమయ్యే ఉంటుంది నన్నేంచూశాడో. టిఫిన్లు తినేసి తొందరగానే వెళ్ళిపోయారు.

అంతే! శివాలెత్తినట్టు గట్టిగా 'నా మనుమరాళ్ళు చిలకల్లా ఉంటారన్నావు కదా! నల్ల కోయిల్లా తయారుచేసేవు కదా! ఇక నుంచీ నీ పెత్తనం ఏం అక్కర్లేదు' అని అమ్మమ్మకు వార్నింగ్ ఇచ్చా. పాపం! అమ్మా, నాన్నగారు ఏం మాట్లాడలేదు. అమ్మమ్మ మాత్రం 'ఇక నుంచీ నీ ఇష్టమొచ్చినట్లు తయారవవే' అని అన్నది. తాతయ్యగారు మాత్రం 'మళ్ళీ మన అమ్మాయిని చూడడానికి రమ్మందామా?' అని అన్నారు. నాన్నగారు 'చూద్దాం లెండి!' అని అప్పటికి వాయిదా వేశారు. నాకు ఇంకా పెళ్ళిచూపుల జ్ఞానోదయం కలగలేదు.

ఆ అబ్బాయి ఓ వారంరోజులలో పెళ్ళి కుదిర్చేసుకున్నాడు. ఇక అందరి మొహాలలో ఏదో అపరాథం చేసినంత దిగులు. నేను ఎలాగో మూతిముడుచుకొని భయంతో అతనిని చూడనేలేదు. ఎలాగో గండం గడిచింది కదా అని మ్..ఏ కు అప్లై చేసా. ఈ లోగా మళ్ళీ ఓ అమెరికా సంబంధం. ఆరడుగుల మనిషి. అమ్మాయి పొట్టైనా పరవాలేదుట. అదేమి కోరికో మరి? మరీ సంసార లక్షణంగా కాక 'నవీన' చురుకైన అమ్మాయి కావాలిట. 'సరియైన సంబంధం మాదేట' మా అమ్మ స్నేహితురాలి ఖరారైన మాట. 'ఆరడుగుల గడకర్రకు ఉలిపిరి కాయితాన్ని ఝుండా ఎగురవేయవచ్చని' ఒకరంటే 'గడకు, కట్టెకు' సరింపోతుందని ఒకరు. పలుచటి బుగ్గల్లోంచి రక్తనాళాలు కనపిస్తాయిట. అందుకని 'ఉలిపిరి కాగితాన్ని (tracing paper), కట్టె' యని మామయ్యలు నాకు పెట్టిన ముద్దు పేరు.

అమెరికా అబ్బాయి పెళ్ళిచూపుల కొస్తున్నాడనగానే నాన్నగారు సోఫాలు కొన్నారు. వాటికి రెండు వైపులా చిన్న స్టూలులు పెట్టి, మధ్యలో ఒక బల్ల పెట్టి నేను కుట్టిన ఎంబ్రాయిడరీ టేబుల్క్లాత్లు వేసి, ప్లాస్టిక్పూల ఫ్లవర్వేజ్, గోడల మీద నా ఇండియన్ ఇంక్ చిత్రాలు అంటించి, సిమెంటు పలకల అలమారలో నే చేసిన బొమ్మలు, రంగులేసిన సీసాలు అంటే నా చిత్రకళ ప్రదర్సన అన్నమాట. అమెరికా అతనని వేయించిన జీడిపప్పు, పొటాటో చిప్స్, వెజిటబుల్ ఉప్మా, ఆరెంజ్ డ్రింకు, బెంగాలీ రసగుల్లాలు.

వచ్చినతను ప్రశ్నలు వేయలేదు కాని అతనితో వచ్చిన వాళ్ళు బాగానే వేశారు. చాలా మటుకు మా వాళ్ళందరూ జవాబిచ్చారు.

అప్పటికే మేమందరము అరితేరిపోయాము. అబ్బాయిలంటే భయపడనక్కరలేదని నేను గ్రహించా. పైగా నేను స్వయంవరం చేస్తున్నానని అనుకునేదాన్ని. మామామయ్యలు నా వంధిమాగధులు. భట్రాజులు. నా చెల్లెలు చెలికత్తె. మేమందరము కానరాకుండా ఆ అబ్బాయిని శల్యపరీక్షలు. నేను నచ్చానుట కానే మరీ పొట్టిట. 'ఆ అమెరికా అవతారం మరీ బుద్ధావతారం' అని తేల్చేసుకున్నాము. కాని అందరికి బెంగ నాకు పెళ్ళవుతుందా అని. ఏం చేస్తాం! అప్పటికే అమ్మ రాజమండ్రి సంబంధాలు వద్దు, కాకినాడ, గుడివాడ లాటివి అసలు వద్దు అన్న ఆవిడ ఇప్పుడు ఏ ఊరైనా పరవాలేదంది. నాన్నగారు లెక్చరరు కనుక లెక్చరరు సంబంధాలు వద్దు. శెలవులు ఎక్కువ కనుక ఇంటి ఇంటిపట్టున ఉండరని. డొనేషన్ కాలేజీలో చదివిన ఇంజనీర్లు వద్దు. బిసినెస్ వాళ్ళ లావా దేవీల గురించి మనకు అర్థం కాదు కనుక మనకు వద్దు. నాన్నగారికేమో జమిందారులు, మరీ ఆస్తిపాస్తులున్న వాళ్ళు వద్దు. మరి ఎవరు కావాలి? పైగా పనిమనిషి దగ్గర నుండి కనిపించిన వాళ్ళందరూ సంబంధాలు చెప్పటమే. అమ్మ చెప్పే సంబంధాలు నాన్నగారు కొట్టిపారేస్తే, నాన్నగారి తెచ్చేవి అమ్మ తీసిపారేసేది. ఇంట్లో హోరాహోరి ముష్టి యుద్ధం. కాస్త నదురుగా ఉండే అబ్బాయిలు కనపిస్తే, వాళ్ళేమో తిరాజేస్తే మరో కులం అయ్యేవారు. అమ్మ లేడీస్ క్లబ్ లో అమ్మలక్కలకు వేరే సంభాషణ ఉండేది కాదు. నియ్యోగి కోడలు వస్తే, ఆ కోడలు వచ్చిపోయేవాళ్ళకి నోట్లో తులసి తీర్థం పోస్తే గొంతులో దిగదుట అని ఒకరు అంటే వైదీకపు కోడలు వస్తే ఇల్లంతా మడీ, దడీ, పూజలు, పునస్కారాలు, ప్రసాదలు అని ఇంకోరి రిటార్ట్. 'మాకు పెద్దింటి కులపోరి అయితే ఎట్టగైన గమ్మునుంటం' అని ఓ విశాల హృదయ అంటే 'ఎందుకొచ్చిన తంటా, కులమింటి కోతి సరిపోలే!' అని ఇంకో అమ్మ. ఇవన్ని అనుకున్నా ఆ రోజుల్లోని నగ్నసత్యాలు కనుక ఎవరూ పట్టించుకునేవారు కాదు. నాన్నగారి ఆఫీసర్ క్లబ్ లో 'ఏంంది! సారూ! అంత పోరి పెండ్లికి గమ్మున్కు తిమ్మున్కు అయిపోతున్నవ్. ఓ నాలుగు లచ్చలు పారేస్తే దానబ్బ సంబంధం వస్తది కదా!' అనేవారు. నాన్నగారు ఇంటికొచ్చి ఆ మాటలకు (లక్షలు ఇవ్వలేక) గుంజుకునేవారు. మళ్ళీ యుద్ధం మొదలు. శాంతి సూచకంగా ఇంకో సంబంధం. పెద్ద జీతగాడు ప్రైవేటు కంపెనీలో కాపోతే కొంచెం వయసులో పెద్ద. 'కొత్తగా చేరిన చిన్నవాడికి చిన్న జీతమే వస్తుంది మరి. మీరే నిర్ణయించుకోండి' అని మాకే నిర్ణయాన్ని వదిలేశారు. సరే! ఆ సంబంధాన్ని వదిలేశాము.

ఇంతలో బెంగుళూరు సంబంధం వచ్చింది. 'బెంగుళూరు నగరే, బెళిగుబ్బ నగరే ' అని మామయ్యల పాట. వాళ్లు 'గుంటూరు లో ఇంకో పిల్లను చూడటానికి వస్తున్నాము. మీ పిల్లను గుంటూరు తీసుకు రండి' మధ్యవర్తి అనగానే అర్ధరాత్రి బస్సుకు అప్పటికప్పుడు బయలుదేరి వెళ్లాము. తెల్లవారి ఏడు గంటలకు చేరితే తొమ్మిది గంటలకు పెళ్ళిచూపులు. బస్సు ప్రయాణానికి నిద్ర లేక ఒళ్ళు హూనం అయిందని కానీ, కళ్ళుబ్బిపోయి, మొహం పీక్కుపోయిందే అన్న ఆలోచన కూడా ఎవరికీ రాలేదు. పెళ్లిచూపులు జరగాలిసిందే. దొరల్లా వచ్చారు వాళ్లు. గోడకు కొట్టిన సున్నంలో కలసి పోయారు. అంంత తెల్లగా ఉన్నారు. నేను రాటుతేలేనేమో భయపడటము మానేశాను.

ఇక సంభాషణ అంతా కన్నడ యాస తెలుగు భాషలో. అర్థమైతేగా?... 'మా అప్పగారికిష్టం' అంటే మీము 'వాళ్ళక్కగారికిష్టం' అని అనుకున్నాం. కాదుట. 'అప్పగారు అంటే నాన్నగారు'ట. 'అయ్యవారు వచ్చారు' అంటే మేము 'టీచరు వచ్చారు' అని అనుకున్నాం. కాదుట. 'అందరిని 'అయ్యవార'నె కొండొకచో 'అయ్యగార'ని అంటారుట. వాళ్ళ నాన్నగారు అమ్మ ఏదో అడిగితే 'గొత్తుక లేదు' అంటే కన్నడంలో 'గుర్తు లేదు' అని జవాబిచ్చారు. ఆవిడకు అర్థం కాక 'అయ్యో! గొంతుకకు ఏమయింది?' అంటే అందరము గట్టిగా నవ్వేశాము. మా మాటలు వాళ్ళబ్బాయికి ఎంత అర్థమయిందో మాకు తెలియలేదు ఎందుకంటే 'బెల్లం కొట్టిన రాయి'లా ఏ భావాలు లేవు మొహంలో. వాళ్ళు 'ఉండ్రి'అని, ఇంకా ఏవో కన్నడ మాటలు చాలా వచ్చాయి. ఈ సంబంధం లాభం లేదనుకున్నాను.

వాళ్ళు ఇలా వెళ్ళారో లేదో గానే నలుగురు అబ్బాయిలు ఇంటి వెనుక వైపునుంచి మేడమీదకు వెళ్ళారు. మా బాబాయి వరుస అవుతాడు ఆ ఇంటి వాళ్ళ అబ్బాయి నాన్నగారితో, నన్ను చూస్తూ ఏదో మాట్లాడారు. తరువాత అతను వచ్చి నాతో 'నువ్వు బాగుంటావని చెప్పాను. (తైరు కొట్టాడు-మునగ చెట్టెక్కించడం కదా)అందుకని అతను నిన్ను చూస్తాడుట. నీ కిష్టమేనా?' అని అడిగాడు.అడిగినందుకు మహదానంద పడిపోయి కాసేపు బెట్టుచేసి 'సరే' అన్నాను.

చాలామంది అమ్మాయిలకు ఈ అవకాశం కూడా ఉండదు. పెద్దలు నిర్ణయించడమే. నా మనసు ఏమంది? 'ఇతను కాకపోతే అతను. అతను కాకపోతే ఇంకో అతను...'ప్రేమ', 'ప్రేమించటము' అన్న పదాలు బయటకు పలుకకూడదు. అవి నిషిద్ధము. అమ్మకు నాన్నంటే ఇష్టము. చెల్లెలకు తమ్ముడంటే ఇష్టము అని అనాలి. ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయిని ఇష్టపడుతున్నాడని కూడా పొరపటున అనకూడదు. ఇన్ని పెళ్ళిచూపులు జరుగుతుంటే ఎవరి మీద ఇష్టము? నిన్నటిదాకా అతని మీద కలలు. అతను వద్దంటే ఇంకో అతని మీద కలలు.ఈ కలలు కనకూడదు అనుకుంటే ఏదో ఆశ! మనసాగితే కదా! 'పెళ్ళి' అనేది ఆడపిల్లకు జరగాలసిన వేడుక కనుక అది జరగాలి. కలలు కన్నా ఏమి కలలవి? ప్రొద్దున లేచినపుడు 'కాఫీ' ఇవ్వటము మేలుకొలుపుగా, సాయంత్రము అతని కోసము ఎదురు చూడటము, రెడీగా ఉండటము, పూలు జడలో ముడవటము, జడ లాగటము, చెంగులాగటము, ఇద్దరము షికార్లు. అంతకంటే కలలుండేవి కావు. మొదటి రాత్రంటేనే అయోమయం. ఏది స్థిరంగా తెలియదు. ఊహే! అంతే కలలు. అందులో హీరో మాత్రం మారిపోతుండేవాడు. ఆశ-నిరాశల మధ్య జీవితం. కానీ 'నక్క-ద్రాక్షపళ్ళ కథ'లోలా 'అందని పళ్ళు పులుపు' లా 'అవతలి వాళ్ళకి వంక పెట్టి మనస్తాపాన్ని తగ్గించుకోవడము. అమ్మా, నాన్నగార్లతో పెళ్ళిసంబంధాల గురించి చర్చలు అంటే ఎక్కువగా అవి వినడమే, ఆశానిరాశలు, ఘర్షణలు, అవతల వాళ్ళ అంచనా నాగురించి, సన్నగా,పీలగా ఉంటాననీ, పొట్టి అని, ఎక్కువ లోపాలే చెప్పేవాళ్ళు. వాళ్ళకి నా మనస్తత్వం గురించి ఏమైనా తెలుసా? ఎటువంటి మొగుడు వస్తాడోనని భయం. 'మన తలరాత బట్టి, మనం చేసిన పూజలు బట్టి మంచి మొగుడు వస్తాడు' అని అంటారు పెద్దలు. అమ్మమ్మ తాతయ్యగారికి ఈ ఈనాక్షమ్మకు పెళ్ళవదని భయం. పెళ్ళికొడుకుని వెతికేటప్పుడు మాత్రము జాగ్రత్త పడేవారు. ఇవన్ని చూస్తూంటే నాకేంకావాలో నాకే తెలియదు.

ఆ నలుగురు అబ్బాయిలు కిందకు వచ్చారు నన్ను చూడటానికి. అందులో పెళ్ళికొడుకు ఎవరో తెలియలేదు. ఎలా అడుగుతాను? పెట్టిన పళ్ళెండు ఉప్మా లాగించేశారు చెంచాలు పక్కన పెట్టేసి. ఇంకోసారి కూడా ఉప్మా వడ్డన జరిగింది. అది కూడా తినేశారు. సరదాగా మాట్లాడింది అతని

స్నేహితుడు. తరువాత ఓ అరగంట కి తెలిసింది అతను నన్ను వద్దన్నాడు. ఎందుకంటే అతనిది చాలా పెద్ద కుటుంబం. వచ్చేపోయే చుట్టాలు ఎక్కువట. తొమ్మిదిమంది పిల్లలు. ఇతను పెద్దవాడు. పెద్దకోడలిగా ఇంట్లో గుండిగలతో వండి వార్చలేనుట. బిందెలతో నీళ్ళు మొయ్యలేనుట. అప్పుడే దేముడికి మనస్సులో వెయ్యిదణ్ణాలు పెట్టుకొన్నాను. ఒక నిజం కూడా చెప్పాడు. అంతమంది పిల్లలున్న కుటుంబాలను ఇక వెతకకూడదని నాన్నగారు అనుకున్నారు. బరువు, బాధ్యతలు ఎక్కువ వుంటాయని. మళ్ళీ మొదటికి వచ్చాం. అందరికి నిరాశ. నిరాశలో ఆశ ఉందిగా.

ఇంకో సినిమా వాళ్ళ సంబంధం. హంగు, పొంగు ఉన్న సంబంధం. 'వాహ్!' అనుకున్నాం. 'చిన్న కుటుంబం. ఇద్దరు అమ్మాయిలు. ఒక అబ్బాయి. అక్కలకు పెళ్ళయింది. మంచి ఆఫీసరు ఉద్యోగం. రంగు (కారు నలుపుకు రెండు ఛాయలు తక్కువ) తక్కువైనా కళగా ఉంటాడు. హుషారుగా ఉంటాడు. రంగు కొరుక్కోంగదా! (కొరుకుతామని తరువాత తెలిసింది!!) అని మధ్యవర్తి సలహా. కారులో వచ్చాడు. మెచ్చాడు. వాళ్ళవాళ్ళకు ఈ సంబంధం కుదిర్చేయండని టెలిగ్రాం పంపించాడు. మామయ్యలు ....'ఇల్లంతా పిల్లలే. నల్ల ద్రాక్ష పళ్ళే..' అని ఏడిపించడము. వాళ్ళ వాళ్ళు రెండు మూడుత్తరాలు వ్రాస్తేకానీ రాలేదు. మా అబ్బాయికి చాలా నచ్చింది కనుక మేము ఒప్పుకొంటున్నాం అని గుంభనగా తెలిపారు. లాంఛానాలు, పెళ్ళిమాటలు జరిగాయి. ఒక దాని తరువాత ఒకటి అడిగినవన్ని సాంప్రదాయక ప్రకారము నాన్నగారు ఇస్తానన్నారు.

కుదిరిపోయిందోహో పెళ్ళి! ప్రపంచాన్నంతా పెళ్ళికి పిలిచారు ముందే ఉత్తరాలు వ్రాసి. వేసంకాలం శెలవుల పెళ్ళికి రెడీ అవమని. కలలు. నాలుగు రోజులు వాళ్ళిక్కడే ఉంటానన్నారు. ఊరు చూశాక మాకు కబురు చేస్తాన్నారు.

ఏమేమి వేడుకలు చెయ్యాలి? ఎలా పెళ్ళి చెయ్యాలి? ఎక్కడ చెయ్యాలి? సొంత ఇల్లున్న రాజమండ్రి లోనా, నాన్నగారి ఊరు గుడివాడ లోనా లేక అమ్మమ్మ వాళ్ళ ఊరు విజయవాడలోనా, లేక ఇపుడు ఉన్న ఊరు హైదరాబాదు లోనా అని. ఏ హాలులో చెయ్యాలి?

ఇలా సతమవుతుంటే వారి దగ్గరనుండి కబురు వచ్చింది వెంటనే వచ్చి కలవాలని. మా నాన్నగారికి సెలవు లేనందువలన ఆ రోజు సాయంత్రము కలిశారు. ఆయన సెలవు పెట్టనందుకు కోపము తెచ్చుకొన్నారు. దానికి తగినట్లు పెళ్ళి తరువాత వారి ఊరు వెళ్ళేందుకు ఖర్చులు కావాలన్నారు. 'అడిగినవన్నీ ఇచ్చాను. ఇంకా ఇలా కోరితే ఇవ్వను' అని అన్నారు. 'పెళ్ళి కుదిరింది కదా, అని బెట్టు చేస్తూన్నారు' అని అన్నారు. 'కాదు! నిజంగానే అంటున్నాను' అని అన్నారు. మధ్యవర్తి ద్వారా 'పెళ్ళి అయ్యాక ఎన్నో అచ్చట్లు, ముచ్చట్లు ఉంటాయి కదా! ఇప్పుడే ఇలా ఇవ్వను అంటే ఎలాగ?' అని చెప్పించారు. 'కోరికలు తీరుస్తూంటే కొత్తకోరికలు పుడుతూనే ఉంటాయి. అయినా ఒకసారి ఒక ఒప్పందంకు వచ్చాక మరి మార్చకూడదు' అని ఆయనతో చెప్పి తన పట్టు విడువలేదు. నిజంగా నాన్నగారికి అది ఒక మొత్తం కాదు. వాళ్ళకి కోపం వచ్చి మేము ఉత్తరం వ్రాస్తామని మాకు చెప్పకుండా వాళ్ళ ఊరు వెళ్ళిపోయారు. ఉత్తరాల మీద ఉత్తరాలు వ్రాశారు 'ఆ రెండో వైపు రైలు ఖర్చుల కోసము'. పైగా దాని నిండా పరమ నిష్టూరాలు. తరువాత నాన్నగారు నన్ను అడిగారు. 'వీళ్ళ వ్యవహారము చూస్తే పెళ్ళి అయిన తరువాత కూడా ఏదో ఒకటి ఇమ్మని అడుగుతూనే ఉండేటట్లున్నారు. నీకు గట్టిగా ఇష్టము అయితే కుదురుస్తాను' అని.. నేను 'మీ ఇష్టము' అని వదిలేశాను. మీకో రహస్యము చెపుతాను. అతను నాతో ఒంటరిగా మా స్నేహితుల ఇంట్లో కలసి మాట్లాడతానని అన్నాడు. చాలా సంతోషించాను. కానీ 'డబ్బు గురించి ఏమీ మాట్లాడకుండా ఉండాలి' అని షరతు పెట్టాను. అంతే పత్తా లేడు. నిజంగా నా మీద ప్రేమ ఉంటే వాళ్ళ వాళ్ళకి నచ్చ చెప్పుకునేవాడే కదా! మా నాన్నగారు ఆ సంబంధాన్ని వదిలేశారు. ఇంకేముంది. ప్రపంచమంతా సంతాపసభలు జరిపాయి. చాలమంది మా నాన్నగారిని దుయ్యబట్టారు. 'ఆడపిల్లని అవమానపాలు చేశారని. ఇక పెళ్ళి అవటము కష్టము' అని. నేను ఇలా అయినందుకు బాధ పడ్డాను.

అనుకోకుండా ఓ రోజు సాయంత్రం ఎవరో తలుపు కొట్టారు. నే తలుపు తియ్యగానే ఓ అమ్మాయి, 'ఈ ఇంట్లో ఓ పెళ్ళికూతురుండట. అది మీరేనా? ' అని అడిగింది. అనాలోచితంగా "అవును' అని జవాబిచ్చాను. ఇంతలో అమ్మ అక్కడికి వచ్చింది. 'మీ ఇంట్లో ఓ పెళ్ళికూతురుందని మీ స్నేహితులు చెప్పారు. ఇవాళ మంచిరోజని చూడడానికి వచ్చాం. పెళ్ళికొడుకు యూనివర్సిటీ లో లెక్చరర్. కింద కారులో వెయిట్ చేస్తున్నారు. మీరు ఏమీ అనుకోకుండా పిల్లని చూపిస్తారా?' అని అడిగింది. అమ్మ 'నాన్నగారు ఇంట్లో లేరు' అని చెపితే, ఆ అమ్మాయి మాకు వాళ్ళకు తెలిసిన చుట్టాల గురించి చెప్పి అమ్మని ఒప్పించింది. 'నేను ఏమీ షాపులో బొమ్మను కాను. ఎప్పుడు పడితే అప్పుడు చూడటానికి.' అని చాలా సేపు గునిశా. అమ్మ చివరి అస్త్రంగా 'అసలే ముందు సంబంధం తో అవమానపాలయ్యున్నాం. వీళ్ళు వాళ్ళంతట వాళ్ళే వచ్చారు. అందుకని నోరుమూసుకొని చూడు. పైగా ఇంటికొచ్చిన వాళ్ళను అమర్యాద చెయ్యకూడదు' అని నచ్చ చెప్పింది.

ఆ అమ్మాయికి కొత్తగా పెళ్ళైయింది. పెద్దరికము పుచ్చుకుంది. అతను మాత్రము నన్ను 'చిన్న తప్పు చేసిన విద్యార్థిని చూసే సూక్ష్మమైన మందలింపు చూపుతో చూశాడ' ని అనిపించిది. అప్పుడే నిర్ణయించేసుకున్నాను. కాసేపు ఉండి వాళ్ళు వెళ్ళి పోయారు. నా నిర్ణయం అమ్మ అడగకుండానే చెప్పేశాను. ముసుగు తన్ని పడుకొన్నాను. ఎలా రియాక్ట్ అవుతారో నని కొంచెం భయమేసింది.

నాన్నగారు వచ్చిన తరువాత అమ్మ అన్ని ఏకరువు పెట్టింది. నా నిర్ణయం చెప్పింది. అనగానే ఇక ఈ సంబంధం గురించి ఆలోచించనక్కరలేదు. అంతే. హాయిగా నిద్రపట్టేసింది. ఆ సంబంధం తప్పించటానికి అబద్ధం ఆడలేని నాన్నగారు చాలా అవస్థ పడాలసి వచ్చింది. మొహమాట పడాలసి వచ్చింది.

ఇంతలో ఇంకో ఇంజనీరు రూర్కెలాలో పనిచేస్తున్నాడట. ఎర్రగా,సన్నగా ఉన్నాడు కానీ మహా ఎత్తు పళ్ళు. చాలా చలాకిగా ఉన్నాడు. నన్ను చాలా డైరెక్ట్ గా చాలా ప్రశ్నలు వేశాడు. హాబీస్, చదివే ఇంగ్లీషు, తెలుగు నవలలు గురించి, ఇంగ్లీషు రచయితల గురించి అడిగాడు.అప్పట్లో మేము జేన్ ఆస్టిన్, పెరల్ బక్ , థామస్ హార్డీ, ఇంకా ఏవో చదివే వాళ్ళం. నేను అతనిని అడిగితే నాకు తెలియని వారి గురించి చెబుతే ఇబ్బందిలో పడతానని నోరు మూసుకొని కూర్చున్నా. హింది, తెలుగుసినిమాల గురించి, ఇంకా నేను ఆడే ఆటల గురించి. అప్పుడు మేము లేడీస్ క్లబ్ లో అన్నిరకాల ఆటలు అంటే టెన్నికాయిట్, టేబుల్టెన్నిస్, రింగు, ఆడేవాళ్ళం. కొంచెం వెక్కిరింతగా 'క్రికెట్ ఆడరా?'నేను అమాయకంగా 'చిన్నప్పుడు మామయ్యలతో ఆడేదాన్ని' అని చెప్పాను. అంతే! మా తాతయ్యగారు 'నా మనుమరాలు "ఫుట్ బాల్'బాగా

ఆడుతుంది' అని అన్నారు. (అంటే 'జాగ్రత్త బాబు! తంతుంది, ఎక్కువ మాట్లాడితే!' అని అర్థం అని తరువాత చెప్పారు.) అది అందుకని మా మమయ్యలు "మీరు 'అచ్చంగాయలు, చెమ్మచెక్క'ఆడతారా! ఇంచక్కగ ఇద్దరూ ఆడుకోవచ్చు"అన్నారు. 'గట్టివాళ్ళే' అని అతను అన్నాడు. చాలా సరదాగా గడిచింది టైము.

తరువాత అతను "నాకు కొంచెం టైము కావాలి. అప్పుడు గానీ ఏ సంగతీ చెప్పను' అని అంటే 'మాతాతగారు ఊరుకోకుండా 'మా పెద్దమ్మాయి కాకపోతే చిన్నమ్మాయిని చేసుకో' అని అన్నారుట. అతను చాలా కోపంతో గట్టిగా 'చేసుకుంటే పెద్దమ్మాయినే చేసుకుంటా. మీరనుకుంటున్నారేమో చిన్నమ్మాయి బాగుందని. నాకు పెద్దమ్మాయే బాగుంది."అన్నాడుట. ఆ మాటలు విని మా చెల్లెలకు చాలా కోపము వచ్చింది. ఇద్దరము కలసి మాతాతయ్యగారి మీద విరుచుకుపడ్డాము. దానికి తోడు మా అమ్మమ్మ. ఎంత కాలం ఆగుతాము. (తరువాత ఆ అబ్బాయే నా పెళ్ళి కుదిరిపోయిందని మా చెల్లెలును పెళ్ళి చేసుకొంటానన్నాడు. అబ్బ! ఆశ కదూ! అని అనుకున్నాం.) హైదరాబాదు నుండి కబురు. వెంటనే నన్ను వెనక్కి పంపించమని ఆ మరునాడు వచ్చేశా.

ఇంకో సంబంధం. పాలిటెక్నిక్ కాలేజీలో చదివి ఎక్కడో ఉద్యోగం చేస్తూ. ఎ.మ్.ఐ.యి చదువుతున్నాడుట. కష్టపడేవాడు. బుద్ధిమంతుడు. అందగాడు. కాకపోతే అరోవాడు. చిన్నవాడు. అయిదో అన్నయ్య మాట వేదం. ఆ అయిదో అన్నయ్య తప్ప అందరూ నాలుగు మాటులు వచ్చి చూసారు. అందరికి నచ్చాను. మెచ్చారు. కానీ జాతకము లో చిన్న అనుమానము. అబ్బాయి మీద అమ్మాయిది పై చేయి. కనుక అయిదో అన్నయ్యమెచ్చితే ఇక శుభం. మా అందరికి అదో ధీమా. ఇంతమంది మెచ్చినది కాదనగలడా యని.

అయిదో అన్నయ్య జనవరి ఒకటో తేది తన ముద్దుల తమ్మునితో మురిపాల మరదలిని చూడడానికి వస్తాడని, నేను కాదు, వాళ్ళక్కగారు చెప్పారు. అయిదు సార్లు నన్ను చూడడానికి వచ్చాడంటే మీకు తెలుసుగా నాకెలా ఉంటుందో.

రాకుమారి లా యమ స్టైలు లో వచ్చికూర్చున్నా. అయిదో అన్నయ్య కలుపుగోలుగా అందరితో మాట్లాడాడు. ఆ అబ్బాయి హాయిగా నవ్వుతూ మా మమయ్యలతో కబుర్లు చెప్పాడు. మా చెల్లెలు నేను వాళ్ళ కబుర్లు ఆనందించాం. అమ్మ, నాన్నగార్లు ఆతిధ్య సేవ లో మునిగిపోయారు. చాలా సేపు కూర్చున్నారు. ఆఖరికి సెలవు తీసికొంటామన్నారు.

అప్పుడు నేను నెమ్మదిగా లోపలికి వెళ్ళటానికి లేచి. 'విష్ యూ ఆల్ ఎ హ్యాపీ న్యూ ఇయర్' అని శుభాకాంక్షలు తెలిపా. అంతే. సోఫాలో కూర్చున్న వాళ్ళిద్దరూ కిందపడేంత పనిచేశారు. ఖంగారుగా సర్దుకుంటూ 'థాంక్యూ' అన్నారు. మా మామయ్యలు ముసిముసి నవ్వులు. మా చెల్లెలు నాతో పాటు లోపలికి వచ్చి పడీపడీ నవ్వులు. తరువాత వాళ్ళు కారు ఎక్కుతున్నపుడు మళ్ళీ ఒకసారి 'టా,టా' చెప్పాము.

ఆ రాత్రికే తెలిసింది వాళ్ళు మా సంబంధం వదులుకొన్నట్లు. మా నాన్నగారు తిడతారు అనుకున్నాం గానీ 'ఎక్కువగా మాట్లాడకూడదే!' ఆయన అన్నారు. అంత కంటే ఏమీ అనలేదు. అసలు పెద్ద కుటుంబమే' అని అస్తాపస్తాయిస్తున్నారట. ఇంతలో మాకు రాజమండ్రి బదిలీ అయింది.

ఓ పదిరోజుల తరువాత 'అమ్మాయి జాతకములో కుజదోషముంది కనుక పూజలు,జపాలు చేయించాలి'అని ఓ హితాభిలాషి సలహా! అయిదు రోజులు పూజలు, జపాలు. చివరి రోజు సాయంత్రము మా మామగారు వచ్చారు. ఆ మర్నాడు మా వారు పెళ్ళిచూపులకు వచ్చారు. 'ఇది నా పెళ్లాం' అని అనుకున్నారుట. ఆరోజు చూశాక మళ్లీ ముహూర్తం టైము దాక నన్ను చూడదలచుకోలేదుట. అలాగే పది రోజుల్లో నా పెళ్ళైయిపోయింది.

**ఓ మాట:** ఆ రోజుల్లో ''ప్రేమ అనే అంకురము పెళ్ళి లో మొలకగా తలయెత్తి సహజీవనరాగం తో పెరిగి వృక్షంగా మారుతుంది, అని నమ్మేవారు." అబ్బాయిలు అణుకువ గల భార్య, అమ్మాయిలు సంతోషము, సంరక్షణ ఇచ్చే భర్తను కోరుకొనేవారు.ఇద్దరూ స్నేహభావముతో, చేదోడువాదోడుగా ఉండాలనికోరుకునేవారు. అంతకుముందు తరంవారిలో మగవారిదే పైచేయి అన్నివిధాలా. ఆడవారిని అణచివేశేవారు. తల్లిపాట్లుచూసిన మగవారు, ఆడవారు సావాసం, సాహచర్యం కోరుకునేవారు. ఆడవారి లో కొద్దోగొప్పో స్కూలుచదువు కూడా మార్పు తెచ్చింది. కొద్దిసేపు జరిగే పెళ్ళిచూపులలో ఒకరకంగా మొదటి చూపులో ఇష్టపడటమేకానీ అబ్బాయిలకే ఎక్కువ అవకాశం ఉండేది. . (జాతకాలు, కట్నకానుకలు కుటుంబ తత్త్వం మీద ఆధారపడి వాటికి ప్రాముఖ్యం ఇచ్చేవారు) మనస్తత్త్వంను అంచనా వెయ్యటం అనేది ఉండదికాదు. ఒకరికొకరు సహకారాన్ని అందజేసి, ఒకరి స్వభావంతో ఇంకొకరి స్వభావం సరిపెట్టుకోవాలి అని అనుకునేవారు. ఒకరి స్వభావంలోని లోటుపాట్లకు తోడునీడ అవ్వాలి అనుకునేవారు. స్వభావం మారదు కనుక సరిదిద్దాలి అనుకునేవారుకాదు. కష్టసుఖాలు సమంగానే పంచుకోవాలనుకునేవారు.

అమ్మాయిలు సహజంగానే అత్తవారింటి లో కొత్త కోడలిగా తమ మార్పుకు సిద్ధపడేవారు, అబ్బాయిలు అంతకు ముందు తరంవారి అల్లుడి హోదాలో చాలా మార్పు తెచ్చి అత్తమామలకు చేదోడుగా ఉంటానికి సిద్ధపడ్డారు. కొత్తని సంతోషంగా ఆహ్వానించేవారు. జీవితంలోని గాలివానలు, నిప్పురవ్వల చిటపటలు, నీటి వరదల అలజడులు సహజసిద్ధంగా తీసుకొన్నారు. అందువలనే వారి వివాహజీవితాలు ఎన్ని ఏళ్ళయినా చెక్కు చెదరకుండా ఉన్నాయి.

ఇరువురూ ప్రేమ లోని పరమ రహస్యాన్ని గోప్యంగా ఉంచారు. ప్రేమ లోని అనురాగం, సంతృప్తి, కరుణ, జాలి, సానుభూతి, సహాయసహకారాలను పెంపొందించి, అసంతృప్తి, ఈర్ష్య,అసూయ, మద మాత్సర్యాలను అణగద్రొక్కారు. వారి ప్రేమను, ఆనందాన్ని, అనుభూతిని బహిరంగ పరచలేదు.

**ఇప్పటి మాట**: ప్రస్తుత కాలంలో 'ప్రేమ' అనేది పెళ్ళి ముందే కానే పెళ్ళి తరువాత కాదని చాలా మంది యువతరపు అభిప్రాయం. ప్రేమంటే భాగస్వామి మనస్తత్వాన్ని అంచనా వెయ్యటానకి సమయం వెచ్చించటము, (అప్పుడప్పుడు స్వలాభంతో అంచనా),కౌగలింతలు, ముద్దులు, కొన్నిచోట్ల సరి-పడకలతోబహిరంగపరచటమే యువతరపు ధ్యేయంగా ఉన్నది. వారికి ఎప్పుడు తెలుస్తుందో నిజమైన పవిత్ర ప్రేమ ఏమీకోరదన్న నగ్నసత్యము.

''అభిప్రాయాన్ని చప్పడానికి నీరసులు వణుకుతారు. తెలివి తక్కువ వారు దాన్ని వ్యతిరేకిస్తారు. బుద్ధిమంతులు విషయ న్నిర్ణయం చేస్తారు. చతురులు దాని గమనాన్ని నిర్దేశిస్తారు.''

\- మదాం జిన్నెరోలండ్

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

# DR. VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board Certified Pediatrician and Associate Professor of Pediatrics at UMDNJ

Actively teaching medical, PA students and Pediatric residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

*Dedicated & Experienced Associates*
Dr. LOVELY MATHEW,
Dr. SHARADA GOWDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospitals |
| Edison: | John F Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg Regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick NJ 08816
(732) 390-7552

*Monday - Saturday (Day and Evening Hours).*
*Sunday: 9 AM - 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian languages*

**Address for correspondence when the advertisers request to send to an address:**
231 Marcia Way, Bridgewater, NJ 08807.
When responding to these addresses please send us the particulars of the respondent. TFAS, Telugu Jyothi or any of its members are not responsible for any consequences arising out of this column.

**Procedures for Advertising in Matrimonial Column:**
For immediate family (like brothers, sisters, daughters and sons) of members of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue.

**Coding:**
1st letter - Male/Female, Next 2 digits – Year, Next 2 digits – Month of first ad, Next 3 digits – ID, Next two digits – Number of times.

**M050514702:** Seeking bride for a lawyer, US citizen, working for the Federal Government in the Washington, DC area; born June 1976, Bharadwaja, height, 5' 6"; educated and raised in the US. Invites alliances from Telugu Brahmins of any sub-sects. Please reply to TFAS.

**F050714801:** Telugu Brahmin (Koundinyasa gothram) parents seek alliance for their US raised and educated daughter, 24, B.S., 5' 2", fair and slim, from US born and raised Professionals aged between 25-29 years. She is currently working with a highly reputed Global Company in San Francisco Bay area. Please reply to Sahasra10@yahoo.com.

**F050714901:** Telugu Brahmin (Kasyapasa gothram) parents seek alliance from Telugu Brahmin US born physicians for their US raised and educated daughter, 23, 5'4", very fair and beautiful. She is now in her 3rd year Medical College. Please reply to kmadduri@juno.com or call (918) 299-3213.

# TELUGU FINE ARTS SOCIETY

(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION : CORP. NO: 0100217288)
6, Lake Shore Drive, Parsippany, 07054, Phone : (973) 335-7671

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________ Number Street Apt#
__________ City State/Zip code

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-mail __________ Office Phone (Spouse)


OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any obligation to publish my name / spouse's name / children's names / children's ages / date of birth / address / phone number / e-mail / my occupation / spouse's occupation in TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL $35/YEAR
(CANADIAN MEMBERS ADD US $50 FOR LIFE AND US $10 FOR ANNUAL)

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, c/o, Rathnam Chaguturu, 3 Edith Court, Princeton Junction, NJ 08550.
Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

50 FEDERAL RESERVE NOTE 50
OFF 100% GUARANTEE SATISFACTION OFF
*Call George, to discuss your invitation needs*
1-800-207-7063
TAKE $50.00 OFF Any Order of Invitations *over $275.00*

Our New Collection of Personalized Invitations, Stationery and Accessories are Here
• *Weddings*
• *Graduations*
• *Bridal Showers*
• *Birth Announcements*
• *Birthday Parties*
• *First Communions*
• *Bar Mitzvahs*
• *Holiday Cards*
• *and so much more...*
*We're always open - visit us on the web:* www.personalizedprinting.biz
email: gpp107@comcast.net
PERSONALIZED PRINTING
DOLLARS

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail, which normally takes about 2-3 weeks before it reaches the addressee. **US Post Office do not redirect bulk mail.** When it is returned to us, it costs $ 0.75each time. **Please send us your new address every time you move promptly.**

Effective Date:
Name:
New Address: Street:
City, State, Zip:
Phone & E-Mail:
Old Address: Street:
City, State, Zip:

Mail to: TFAS c/o, Dr. Rathnam Chaguturu, 3 Edith Court, Princeton Junction, NJ 08550. Your cooperation is appreciated.

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry


## DR. SABITHA B SUNDARESH MDS, DDS
## 652 GROVE AVE
## EDISON NJ 08820
## (732)-549-6082

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who <u>speak your language</u> and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

**Aravind Doshi, M.D.**
(Gujarati & Hindi)

**Aparna Chandrasekaran, M.D.**
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

**Office Hours:**
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**


**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**


### Ratna Kumar, TFAS Life Member, Honored

For the first time in the history of Sugarland, Texas an Indian, Dr. Rathna Kumar, Director-Anjali Center for Indian Performing Arts, was honored for her outstanding community leadership in the field of performing arts by Mayor David Wallace and his council members (June 7, 2005.)

### BALAVIHAR

- Priya Ramachandrula, Age: 10 yrs

Balavihar is a Hindu religious class for kids where Swamijee teaches us Indian slokas and the history behind them. Hi, my name is Priya from PA and I am writing this to tell you what we do in the class at Balavihar. Swami Siddhanada teaches us many things that have to do with Hindu religion and culture. He teaches us slokas and songs in the class like Hanuman Chalisa and explains us what each Sloka means and the story behind. Swamijee also talks about people who wrote or composed the slokas like Tulisidas and Sankaracharya. At Balavihar we also have competitions. For example, Bhagavatgeeta competitions where you chant slokas in front of judges. I myself won almost every time I entered and you could too. We also get to participate in plays like, "the Ramayana". The monthly magazine from Balavihar gives you stories and other fun stuff. I and my twin sister, Sneha enjoy reading them. Swamijee knows that we might get bored in the class, so he makes things (teachings) a lot funnier and often makes jokes! At the end of the class we do Aarati. I feel every child should know about our culture and the best place is BALAVIHAR.



# మా ఊరికి యానము!

ఫొటోలు, రచన: గవరసాన సత్యనారాయణ,
నార్వుడ్, మేసచూసెట్సు

పిహారయాత్ర కాదు అది
వ్యాపారం కోసం, లాభం కోసం
పాపపరిహారార్థం పుణ్యక్షేత్రదర్శనం కానే కాదు,
సిండుకున్న మనసును సింపుకొనుటకు.

ఆకులు రాలుస్తున్న కానుగు చెట్లు
హోలీ పండుగనాడు లేతపచ్చని ఆకులతో
పండుగ చేసుకునే అల్లరి పిల్లలతో
పోటీ పడినప్పుడు చూడాలని

సూరీడు చెరువులోని చిలుకబాతులు
ఆడుకునే పిల్ల బాతులు రెండు
ఓ పిల్ల బుడుంగుమని నీట మునిగితే
మరో పిల్ల దూరంగా ఈదుకుని పోతే చూడాలని

అడవులు కొట్టిన దుర్మార్గులకు సిరసనగా
వనం పిడిచిన మర్కటాలు
ఇంటి గోడలపై పరుగులెడుతుంటే
కొబ్బరి కాయలను కొట్టి తిన్నప్పుడు చూడాలని

ఎర్రటి మిరపకాయలను
పసుపు పచ్చనిబొప్పాయిలను
ఆకుపచ్చని కాయకూరలను
చెరువునుండి తీసిన మీనాలను చూడాలని






ఉదయమే రామచిలక పలుకులు
వసంత కోకిల సంగీతాలు
ఉడుతల గెంతులతో ఆకుల గీతాలు
ద్వివృషభ శకట చోదకుని హోహోలు పినాలని


ధనంతోపాటు బాధలు పెరిగే అమెరికాలో
ధనంలేక బాధలు పడే ఆంధ్రాలో
మానవులు పడే బాధల్లో తేడాలేదని
ఆంధ్రాలో ఉన్నా అమెరికాలో ఉన్నా మానవుని గతి ఒకటేనని

మానవుల్ని హిమశిల్పాలుగా చేసే బోస్టన్ చలిసిభరించలేక
మంచుగడ్డలుగా మార్పుచెందిన ఆకులలాలను తినలేక
కొద్దిరోజులైనా ఎండలో తిరగాలని
పదివేల మైళ్ళదూరమైనా పోతాం గొల్లప్రోలు గ్రామానికి.

పూర్వాశ్రమంలో మా పనివాడు
మనుమరాలు రజస్వల అయితే
పిలిచాడు ప్రేమతో భోజనానికి
నాలుగు మణుల రెస్టారెంటుకు మించి
రుచి కలిగిన వంటకాలు వడ్డించాడు.
ఇదెలా సాధ్యమని అడిగితే
"కాపులకు కూలి ఇచ్చి వండించా,
డబ్బు ఇస్తే రానిదెవరు ఈ రోజుల్లో?"
మారుతున్న మా ఊరు
మరింత త్వరగా మారితే ఎంత బాగుండునో!



# IMMEDIATE
# CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

## నేటి సామాజిక స్థితి - బాపూకు మొర

- డా. మలిపెద్ది కృష్ణారావు, విశాఖపట్నం.

(వేమూరి చంద్రావతి రామనాథం చారిటబుల్ ట్రష్టు వారి కవి సమ్మేళనములో విశాఖ పట్టణములో చదివిన పద్యములు)

1. పదవీ వ్యామోహమ్మును
ఎదోగతిని ధనము కొఱకు ఎగిరి పడుటయున్
అదుపింతలేని హింసయు
పదింతలుగ పెరిగె నేడు, భరతను బాపూ!

2. ప్రాణమునకు లేదు విలువ,
మానము కాపాడుకొనుట మహిళకు కరువై,
కానగ భద్రత భరతన్
నానాటికి తీసికట్టు నాగంభట్టూ

3. చట్టానికి లేదు విలువ
యెట్టుల తోచంగ నట్టులే నడచు ప్రజల్,
పట్టుకు దొరకరు ముచ్చులు,
గుట్టుగ కడుతెలివి దాగి కొందురు బాపూ!

4. నోరును విప్పిన జాలును
జారినదంతయు నసత్య జల్పములె కదా!
మీటెకద! రాజకీయపు
నేరాలను, హత్యలు, అవినీతియు బాపూ!

5. హాలికుల యాత్మ హత్యలు,
చాల జరుగు సస్యములకు జలములు కరువై,
చాలవు త్రాగు జలమ్ములు,
కాలిచి చంపును గదయ్య ప్రజలను బాపూ!

6. నకిలీయెరువులు, మందులు,
నకిలీ బీజములు, రయితుననిశము జేయున్
వికలుని నిజమారయగను
నకిలీ లేనిది కనంగ నగునే? బాపూ!

7. నకిలీ విద్యయు, వైద్యము,
నకిలీ తిండులు, జలమ్ములు, నకిలీ సారా,
యిక యీయన్నిటిలో వ
ర్తక దృష్టి యె కనమొ? భారతమ్మున బాపూ!

8. గుండున్ గాల్చగ బోతివి;
గుండె పగిలి చనవె? యున్న ఘోరతమముగా
నుండిన మనదుస్థితిగని,
ఎండిన పూవట్టులున్న యీ స్థలి, బాపూ!

9. రావే! వడి, నామొర విని ,
కావగ, యవతారమెత్తి ఘనతమ కృపతో
మావంతలు బాపగ, ను
ద్భావ మొనర మంచి, భరత ధరణి బాపూ!

## ఓం మాతృదేవోభవ!
## స్వమాతృసంస్మరణసప్తశ్లోకీ



జననం : 30-4-1928

నిర్యాణం : 17-7-2005

### కాశీనాథుని సరస్వతి

విజ్ఞానమయవిస్ఫూర్తిం, జ్ఞానానందైకమాతృకామ్ ।
సరస్వతీం నమస్తస్యై శ్రేయసే భూయసే చ మే ॥
(విజ్ఞానమయమైన స్ఫూర్తిగలదియు, జ్ఞానానందమునకు తల్లివంటిదియు ఐన సరస్వతియను మాతల్లిని శ్రేయోభూయస్సులకై నమస్కరించుచున్నాము.)

కామర్సువంశసంజాతా, కాశీనాథకులం గతా ।
నామ్నా సరస్వతీ మాతా, నిరహంకారరూపిణీ ॥
(నిరహంకారరూపిణియైన సరస్వతి యను పేరుగల (మా) తల్లి కామర్సువంశమున బుట్టినది; కాశీనాథకులమును మెట్టినది.)

మహతీ మాతృమూర్తి స్స్యాత్ ప్రేమవాత్సల్యవారిధిః ।
సహనే ధరణీమూర్తిః, చంద్రకీర్తి స్స్వజీవనే ॥
(గొప్పనైన (మా) మాతృమూర్తి ప్రేమవాత్సల్యములకు వారిధి. ఓర్పునకు భూదేవివంటిది. స్వజీవనములో చంద్రునివలె స్వచ్ఛమైన కీర్తిగలది.)

పుత్రపౌత్రాదివృద్ధ్యర్థం సా కృతా బహుళశ్రమమ్ ।
దైవానుగ్రహసంపూర్ణా, యా ఽ భవత్సఫలీకృతా ॥
(ఆమె పుత్రపౌత్రాదుల అభివృద్ధికొఱకు చాలాశ్రమించెను. దైవానుగ్రహపూర్ణయైన ఆమె అందులో కృతార్థురాలయ్యెను.)

పార్థివాబ్దే, సితే పక్షే, ఆషాఢైకాదశీతిథౌ ।
రవివారే అసౌ ప్రాపకైలాసే రుద్రసన్నిధిమ్ ॥
(పార్థివనామసంవత్సరం, శుక్లపక్షం, ఆషాఢ ఏకాదశి, ఆదివారం *(17-Jul-2005)* నాడామె కైలాసమందలి రుద్రసన్నిధిని పొందెను.)

శివేన సహ సాయుజ్యం, భర్త్రాసాంబశివేన చ ।
సంప్రాప్తాపుణ్యాసాధ్వీ సా, అంతే మోక్షపథం గతా ॥
(ఆ పుణ్యాసాధ్వి శివునితోను, భర్తయగు సాంబశివునితోను సాయుజ్యమును పొందెను. జీవితాంతమున ఆమె మోక్షపథమునే పొందెను.)



మహేశ్వరప్రసాదాఖ్యః కాశీనాథకులోద్భవః ।
మాతాపితృవిధేయో ఽ హం సంస్మరామికృతాంజలిః ॥
(కాశీనాథవంశమున బుట్టినవాడను, మహేశ్వరప్రసాదనామధేయుడను, పితరులయందువిధేయుడనైన నేను సాంజలినై (తల్లిని) స్మరించుచున్నాను.)

**TFAS expresses hearty condolences to Dr. Maheswara Prasad Kasinadhuni and his family for the loss of his mother. May her sole rest in peace!**

# Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**

***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

**FOR OLD FASHIONED DEDICATION AND SERVICE…**



**Sujani Murthy**
Sales Associate
International President's Circle

This is the best time to be
**MOVING UP** in your life!
**OWNERSHIP OF A HOME IS A GREAT AMERICAN TRADITION & STILL THE BEST INVESTMENT!**

I specialize in all areas of New Jersey and I can provide assistance anywhere in the USA, including school reports, new construction, resale information, and relocation packages.

Call me today for all of your real estate needs. You can reach me at (609) 750-4127 (Direct) or (609) 275-9114 (Evenings) or you can also reach me by e-mail at SujaniMurthy@Hotmail.com

I look forward to hearing from you.


**Office: (609) 799-8181 ~ Direct: (609) 750-4127**
www.ColdwellBankerMoves.com/Sujani.Murthy

©2003 Coldwell Banker Real Estate Corporation. Coldwell Banker® is a registered trademark of Coldwell Banker Corporation. An Equal Opportunity Company. Equal Housing Opportunity. Owned and operated by NRT Incorporated.

COLDWELL BANKER
RESIDENTIAL BROKERAGE

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**Our Services Include**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**

**Emergencies seen promptly**

Convenient Hours

Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.


Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

# IN MEMORY OF SHANTHI SRIKONDA

## DECEMBER 27, 1941 - JUNE 11, 2001



Hard to believe another year
went by without you
But, your beautiful smile is still with us
I look at the flowers
in the garden everyday
They look so pretty and full of pink,
white and yellow colors
I know you see, touch
and feel them everyday
And make sure they make
everyone happy
Raina, Shanivi and Nalin,
our three beautiful grand daughters
They have your cute smile
and adore the flowers
You would have loved to dress them
with your Indian Sarees
And made little garlands with
Jasmines and Roses for them
Three months ago,
I thought I would be joining you
But, I survived and maybe the time is not right yet
I remember our daily conversations about everything
You always were sure everything would be all right



You had that confidence
and the strength to make it work
No matter how difficult
and impossible to achieve

*We all miss your advice and wisdom*

***Your childhood sweetheart***
***and always loving husband, Satya,***

***Shashi, Vijaya and Shanivi,***
***Sanjay, Alana and Nalin,***
***Susheel, Susan and Raina, ??***